
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 227 | ది. 14-11-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఈనెల 18న ఏపీ కేబినెట్ భేటీ

**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఏపీకేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 18వ తేదీన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ప్రస్తుతం ఏపీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యం లో ఈ సమావేశంలో పలు కీలక బిల్లులకు ఆమోదం తెలుపుతారని తెలుస్తోంది. సూపర్ సిక్స్ పథకాల అమలుపై కూడా చర్చలు జరుపుతారని సమాచారం.

# నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీరు..

● ఆర్థిక సమస్యలు, సవాళ్లు ఉన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టులపై ముందుకుపోతాం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నదుల అనుసంధానం ద్వారా...వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటితో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని సీఎం అభిప్రాయ పడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం పూర్తిచేసి లక్షల ఎకరాల సాగునీటి అవసరాలు తీర్చామని సీఎం అన్నారు. ఇప్పుడు దానికి కొనసాగింపుగా......నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సీఎం చెప్పారు. ఇందులో భాగంగానే గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధానంపై దృష్టిపెట్టినట్లు సిఎం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్లేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని....ఇప్పుడు ఆ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా సిఎం సూచనల మేరకు ఇరిగేషన్ అధికారులు గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. గోదావరి నీటిని పోలవరం నుంచి కృష్ణా నదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ కు, అక్కడి నుంచి బనకచర్లకు తరలించే ప్రాజెక్టు ప్రతిపాదనలపై చర్చించారు. రెండో ప్రతిపాదన కింద....పోలవరం నుంచి కృష్ణానదికి, అక్కడి నుంచి బొల్లాపల్లికి, అక్కడి నుంచి సోమశిల ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్చించారు. ఎక్కువ మొత్తంలో గోదావరి నీటిని తీసుకునేందుకు పోలవరం కుడి కాలువ సామర్థ్యం పెం చడం కోసం విస్తరణ చేపట్టాలా లేక కాలువకు సమాంతరంగా మరో కాలువ తవ్వాలా అనే అంశంపైనా చర్చంచారు. రెండు ప్రతిపాదనల్లో దేని ద్వారా అయితే సత్వర ఫలితాలు వస్తాయి....దేనికి తక్కువ ఖర్చు అవుతుందనే అంశాలపైనా అధికారులు ప్రాథమిక వివరాలు తెలిపారు. మూడు నదుల అనుసంధానంతో పాటు....పోలవరం కాలువ సామర్థ్యం పెంపుపై మరింత కసరత్తు చేయాలని సిఎం సూచించారు. ఆర్థికంగా ఇదొక పెద్ద సవాల్ అయినా....రైతాంగ అవసరాలను, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచనలో తాను ఉన్నట్లు సిఎం తెలిపారు. అనంతరం....పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పనులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2022 నుంచి పోలవరం పునరావాస కాలనీల్లో అన్ని నిర్మాణాలను కాంట్రాక్టర్లు నిలిపివేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం ఆ కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులే రూ.155 కోట్లు వరకు ఉన్నాయని తెలిపారు. పాత రేట్లతో ఇప్పుడు పనులు చేయలేమని కాంట్రాక్టర్లు చెపుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై చర్చించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. తిరిగి పోలవరం పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో.....భూసేకరణ, పునరావాసం పనులు కూడా సమాంతరంగా చేపట్టాలని సిఎం సూచించారు. వీటికి తక్షణ అవసరాల కింద రూ.2,600 కోట్లు అవసరమని అధికారులు తెలపగా..దీనిపై త్వరలో ఆదేశాలు ఇస్తానని సిఎం తెలిపారు. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణంపై ప్రాజెక్టు వద్ద జరిగిన వర్క్ షాప్ లో వచ్చిన అభిప్రాయాలు, నిర్ణయాలను అధికారులు సిఎంకు వివరించారు. పోలవరం పనుల షెడ్యూల్ పై పూర్తి స్థాయి స్పష్టత వచ్చిన తరువాత తాను పోలవరం ప్రాజెక్టును సందర్శించి...అక్కడే పనులపై షెడ్యూల్ ప్రకటిస్తానని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న వాటర్ పాలసీపైనా సమీక్షలో చర్చ జరిగింది. మరికొంత కసరత్తు తర్వాత దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ సమీక్షలో జనవనరుల శాఖ మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ ను కలిసిన మంత్రి ఫరూక్



**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను మంత్రి ఫరూక్ కలిశారు.

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

**అమరావతి, నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఈ నెల 11న ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, అదే రోజున కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో బడ్జెట్ సమర్పించారు. ఇందులో మూలధన వ్యయం రూ.32,712 కోట్లు కాగా, ద్రవ్యలోటు రూ.68,743 కోట్లు అని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పై తాజాగా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ బడ్జెట్ పత్రాలు చూస్తే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అనే విషయం అర్థమవుతుందని విమర్శించారు.

# ఫైర్ బ్రాండ్లకు పెద్దపీట.. ఏపీ రాజకీయం మరింత సెగే!



**విజయవాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** టీడీపీ ఫైర్ బ్రాండ్లకు సీఎం చంద్రబాబు మరింత పెద్ద పీట వేశారు. వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడంతో పాటు.. తాజాగా ప్రకటించిన 'విప్'ల స్థానంలోనూ వారికి ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హం. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావుకు విప్ పదవి దక్కింది. ఈయన పొలిటికల్‌గా ఫైర్ బ్రాండ్ అన్న సంగతి తెలిసిందే. వైసీపీపై ఒంటికాలిపై విరుచుకు పడడంలో బొండా ఉమా స్టయిలే వేరు. గతంలోనూ.. బొండా ఉమా దూకుడుగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే బొండా మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కాపుల కోటాలో తనకు మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. అయితే.. తాజాగా విప్ పదవితో చంద్రబాబు సరిపుచ్చారు. ఇక, కడప జిల్లాకు చెందిన రెడ్డప్పగారి మాధవీ రెడ్డికి కూడా చంద్రబాబు పదవి ఇచ్చారు. ఆమెను కూడా విప్ గా ప్రకటించారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో తొలిసారి విజయం దక్కించుకున్న మాధవి.. వైసీపీపై విమర్శలు గుప్పించడంలో ముందున్నారనే చెప్పాలి. ఫుల్ రేంజ్‌లో కామెంట్లు చేయడంలోనూ.. విమర్శలు గుప్పించడంలోనూ మాధవి ఇటీవల కాలంలో తరచుగా మీడియా ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో ఆమెను కూడా చంద్రబాబు రాజకీయంగా ప్రోత్సహించారనే చెప్పాలి. ఇదిలావుంటే, పార్టీ కోసం అవిరళ కృషి చేసిన గుంటూరు జిల్లా వినుకొండ నాయకుడు జీవీ ఆంజనేయులుకు చీఫ్ విప్ పోస్టును ఇవ్వడం గమనార్హం. గత ఐదేళ్ల కాలంలో అనేక ఇబ్బందులు.. కేసులు ఎదుర్కొన్న జీవీ ఆంజనేయులు కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడం గమనార్హం. ఇక, వారసుల కోటాలోనూ ఒకరిద్దరు పదవులు దక్కించుకున్నారు. వీరిలో మాజీ మంత్రి పార్టీకి అత్యంత విధేయుడిగా పేరు తెచ్చుకున్న యనమల రామకృష్ణుడు కుమార్తె, తుని ఎమ్మెల్యే యనమల దివ్యకు చంద్రబాబు విప్ పదవిని ఇచ్చారు. గత పదేళ్లుగా దివ్య తుని రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. అదేవిధంగా టీడీపీ విధేయురాలిగా.. ముఖ్యంగా పార్టీలో అత్యంత యాక్టివిస్టుగా ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నందిగామ ఎమ్మెల్యే(2వ సారి విజయం) తంగిరాల దివ్యకు కూడా చంద్రబాబు పెద్దపీట వేశారు. ఆమెను కూడా విప్‌గా నియమించడం గమనార్హం.

# అశ్లీల,అసభ్య పోస్టులు పెట్టే వారిపై దయ చూపం.. జాలిపడం : హోంమంత్రి అనిత

● ఆర్గనైజ్డ్ క్రైమ్ కి వర్రా రవీంద్రారెడ్డి వాంగ్మూలమే ఉదాహరణ ● వైవీ సుబ్బారెడ్డి లాంటి వాళ్లు ఇలాంటి వారికి వంతపాడటం బాధాకరం ● జగన్ చెల్లిని, తల్లిని చంపమని పోస్టులు పెట్టినవారిని అరెస్టు చేస్తే తప్పేంటి? ● ఇంటూరి రవికిరణ్, బోరుగడ్డ అనిల్ లాంటి వాళ్ళ వల్ల పోస్టింగ్లతో సమాజానికి ఏం సందేశమిస్తున్నాం? ● అలాంటి వారి అరెస్టు సబబే అని కోర్టు మొట్టికాయలు వేసినా బుద్ధి రాలేదా..? ● కర్నూలు జిల్లాలో వైసీపీ సర్పంచ్, మరో ఇద్దరితో అత్యాచారయత్నం చేశారు.. బాధితులను జగన్ పరామర్శిస్తారా..? ● స్పీకర్ గా , డిప్యూటీ స్పీకర్ లు ఉన్నారనే అసెంబ్లీకి రావడానికి భయమా? ● జగన్ అసెంబ్లీకీ వస్తారా..? రారా అన్నదానిపై 11 రూపాయలకు బెట్టింగులు



**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. సోషల్ మీడియాలో అశ్లీల,అసభ్య పోస్టులు పెడుతున్న వారిని అరెస్టులు చేస్తుంటే వైసీపీ నేతలు జాతీయ మానవ హక్కుల సంస్థను ఆశ్రయించడం విడ్డూరమని హోంమంత్రి పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వేదికగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్ జగన్ కుటుంబ సభ్యులను సోషల్ మీడియాలో దూషిస్తున్న వారిని అరెస్టు చేయడం తప్పెలా అవుతుందో చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు. సాక్షాత్తు జగన్ తల్లిని, చెల్లిని దూషిస్తూ పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేస్తే.. దానిపై ఎన్. హెచ్ ఆర్ సి ని ఫిర్యాదు చేయడమేంటని నిలదీశారు. తప్పు చేసినా.. చూస్తూ ఊరుకోవడానికి ఇది రాజారెడ్డి రాజ్యాంగం కాదని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వమని అన్నారు. వర్రా రవీంద్రారెడ్డి వాంగ్మూలం వింటే వైసీపీ నేతలు ఎంత ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారో అర్థమవుతోందన్నారు. అలాంటి వారికి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి లాంటివాళ్లు వత్తాసు పలకడం బాధ కలిగించిందన్నారు. సజ్జల భార్గవ్ అనే వ్యక్తి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో బూతులు ఎక్కువయ్యాయని వాంగ్మూలంలో చెప్పారన్నారు. 130 మంది ముఖ్యమైన వైసీపీ నాయకులు 400కు పైగా గ్రూపులు మెయింటెయిన్ చేస్తూ టీడీపీ, జనసేన నేతలే లక్ష్యంగా తిట్టడం, అసభ్యంగా పోస్టులు పెట్టడం, ఫోటోల మార్ఫింగ్ కు పాల్పడ్డారన్నారు. ఇంటూరి రవికిరణ్, బోరుగడ్డ అనిల్ లాంటి వాళ్లు పోస్టులు, కామెంట్లు, వాళ్లు మాట్లాడిన చెప్పుకోలేని మాటలు రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. అలాంటి వారికి సభ్య సమాజంలో తిరిగే అర్హత లేదన్నారు. అసభ్యకర పోస్టులను పెట్టేవారిని అరెస్టు చేస్తే తప్పేంటని కోర్టు మొట్టికాయలు వేసినా వైసీపీ వాళ్లు మారరా అన్నారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసే దమ్ముందా అంటూ మాజీ మంత్రి అంబటి ప్రశ్నించారని.. ఆయన ఇంట్లోనే ఉన్న అతన్ని పోలీసులు అరెస్టు చేశారని హోంమంత్రి చెప్పారు. మరి మాజీ మంత్రి అంబటే పోలీసులకు హింట్ ఇచ్చారో.. సవాల్ విసిరారో ఆయనకే తెలియాలన్నారు. కర్నూలు జిల్లాలో 8వ తరగతి బాలికపై వైసీపీ సర్పంచ్, మరో ఇద్దరితో కలిసి అత్యాచారయత్నం చేశారని.. ఆ బాధితులను జగన్ పరామర్శించగలరా అని ప్రశ్నించారు. తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం కాబట్టే.. స్వేచ్ఛగా జగన్ పరామర్శలకు వెళ్లగలుగుతున్నారన్నారు. తిరుపతి, పుంగనూరు జిల్లాలో ఘటనలపై అవాస్తవాలను ప్రచారం చేసింది వైసీపీ వాళ్లు కాదా అని ప్రశ్నించారు. ఆడవాళ్లకు ఎవరికైనా వారి మర్యాదకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**జగన్ అసెంబ్లీకి రారని జోరుగా రూ.11 బెట్టింగులు : హోంమంత్రి అనిత**

వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోవడంపై హోంమంత్రి అనిత సెటైర్లు వేశారు. వైసీపీలో ఉన్న 11 మంది ఎమ్మెల్యేల సపోర్ట్ లేకనే మాక్ అసెంబ్లీకి కూడా రాలేకపోతున్నారన్నారు. అందుకే బడ్జెట్ పై కూడా ఇంట్లోనే ప్రెస్ మీట్ పెట్టారన్నారు. బడ్జెట్ పై శాసనసభలో ఇవాళ 20 మందికి మాట్లాడే అవకాశమిచ్చారని.. జగన్ వచ్చి ఉంటే ఆయనకు కూడా మాట్లాడే అవకాశం వచ్చేది అన్నారు. స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ గా రఘురామకృష్ణంరాజు సభలో ఉన్నారనే భయంతో జగన్ అసెంబ్లీకి రావడం లేదని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ అసెంబ్లీకి రారని జోరుగా రూ.11 బెట్టింగులు జరుగుతున్నాయన్నారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ కు బడ్జెట్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. నీతి, నిజాయితీతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారిపై విమర్శలు చేసే స్థాయి జగన్ కు లేదన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో అమర రాజా సంస్థ కు 12 బంగారు అవార్డులు



**తిరుపతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మంగళవారం కొలంబో, శ్రీలంకలో జరిగిన 49వ అంతర్జాతీయ స్థాయి క్వాలిటి కంట్రోల్ సర్కిల్ పోటీలలో అమర రాజ సంస్థకు 12 బంగారు పథకాలు సాధించారని సంస్థ యాజమాన్యం మీడియాకు వెల్లడించారు. లెడ్ యాసిడ్ బ్యాటరీ తయారీ, పవర్ కన్వర్షన్ ఉత్పత్తులు, ఇంజనీరింగ్, ప్లాస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రియల్ సర్వీసెస్ మరియు ఆహార ఉత్పత్తులు లాంటి వివిధ రంగాలలో వ్యాపారాలను విస్తరించిన ఇండియన్ బహుళ జాతి సంస్థ అయిన అమర రాజ నుండి 12 టీమ్ లు ఈ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నాయి. 14 దేశాల నుండి 800 టీమ్ లకు పైగా దాదాపు 5000 మంది సభ్యులు పాల్గొన్న పోటీలలో అమర రాజా సంస్థ తరుపున పాల్గొన్న పన్నెండు 12 టీమ్ లకి 12 బంగారు పథకాలు అవార్డులు సాధించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని మాట్లాడుతూ మహోన్నత విజయాలనేవి ఎప్పుడు కూడా ఉమ్మడి లక్ష్యం దిశగా కలిసికట్టుగా పనిచేసినప్పుడే వరిస్తాయి. మా బృందాలు దీనిని నిరంతరముగా నిరూపిస్తున్నాయి. ఈ విజయం మేము పాటించే , మా సంస్థ పని సంస్కృతి అయి కు నిదర్శనం. మా ఉద్యోగుల సమిష్టి కృషి అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఫలితాలను సాధించడానికి , మహోన్నత శిఖరాలను అధిరోహించడానికి మాకు సహాయపడింది. క్వాలిటీ సర్కిల్ బృందంలోని ప్రతి ఒక్కరికి నా అభినం దనలు అని అన్నారు.సి నరసింహులు నాయుడు, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీ సర్ మాట్లాడుతూ "ప్రపంచ వేదికపై అంతర్జాతీయ స్థాయిలో అమర రాజ టీమ్ లు సాధించిన ఈ ప్రతిష్టాత్మకమైన విజయానికి నేను చాలా గర్వపడుతున్నాను. అమర రాజా సంస్థలో మేము పాటిస్తున్న ఖచ్చిత మైన, శ్రేష్టమైన, నాణ్యత ప్రమాణాలకు వారి విజయాలు ఒక నిదర్శ నం. అందరి సహకారం మరియు సమిష్టి కృషితో నిరంతరం మెరుగైన ఫలితాల సాధన కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ సర్కిల్) సర్కిల్ లతో అమర రాజా సంస్థ తన ప్రయాణాన్ని 2004 సం౹౹ లో ప్రారంభించింది. ఈ రోజు, 8000 మంది ఉద్యోగులు సభ్యులుగా సుమారు 1100 క్వాలిటి సర్కిళ్ల సంస్కృతి అమర రాజా సంస్థ అంతటా విస్తరించింది.క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ సంస్కృతిని అవలంభించడం ప్రోత్సహించడం వలన వ్యాపారంలో తయారీ ఖర్చు తగ్గింపు, నాణ్యత ప్రమాణాలు, డెలివరి, భద్రత, వ్యర్థాలు లేమి మరియు పని వాతావరణంలో ప్రమాణాలు మొదలైన అన్ని అంశాలలోను సంస్థ మెరుగుదల సాధించింది.

# బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం - మంత్రి ఎస్.సవిత



**అమరావతి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** వెనుకబడిన తరగతుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల ఏపీ గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి ఎంపికైన విషయం విధితమే. బుధవారం తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేర్చుతానని, అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు వెంకట గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. బీసీలను అధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించారన్నారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైందన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు దారి మళ్లించి, బీసీలకు జగన్ తీవ్ర ద్రోహం చేశారన్నారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి బీసీలకు మంచి రోజులు వచ్చాయన్నారు. బీసీలో అన్నికులాలకు మేలు కలిగేలా కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించారన్నారు. గౌడ సామాజిక వర్గానికి లబ్ధికలిగేలా ఎన్నో పథకాలు అమలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తికి సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సవితను గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంబంధం లేని కేసులో లారీని ఎలా తీసుకువస్తారు? - లాయర్ ఓర్సు శ్రీనివాసరావు






**మైలవరం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మైలవరం పోలీస్ స్టేషన్ లో ఒక కేసు విషయమై ఎలాంటి ఆధారాలు లేకుండా లారీ ని పోలీసులు ఎలా అదుపులోకి తీసుకుంటారని మైలవరం కు చెందిన లాయర్ ఓర్సు శ్రీనివాసరావు పేర్కొన్నారు.బుధవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓర్సు శ్రీనివాసరావు మాట్లాడుతూ వెల్వడం గ్రామ పరిధిలోని లక్కిరెడ్డి పెద మాల కొండా రెడ్డి తన ఇటుక బట్టీ నుంచి రూ.1.80 లక్షల విలువగల ఇటుకలను తెలంగాణ రాష్ట్రానికి చెందిన లారీ (TS 07UE 7488) లో లోడ్ చేయించి హైదరాబాదు లో ఉన్న కస్టమర్ కు దిగుమతి చేయాల్సిందిగా లారీ డ్రైవర్ వడ్డే వెంకట రెడ్డి కి చెప్పడం జరిగింద న్నారు.అయితే ఆ లారీ డ్రైవర్ ఇటుక లు దిగుమతి చేయకుండా వాటిని వేరే వారికి అమ్ముకొని పరారయ్యాడని మైలవరం పోలీస్ స్టేషన్లో ఇటుక బట్టి యజమాని జూలై 4, 2024 తేదీ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపా డు.లారీ డ్రైవర్ను పట్టుకోకుండా స్థానిక ఎస్సై సిబ్బందితో కలిసి వెళ్లి హైదరాబా దులో ఉన్న వడ్డే శ్రీనివాసరావు కు చెందిన లారీని అదుపులోకి తీసుకొని మైలవరం పోలీస్ స్టేషన్ కు తీసుకువ చ్చారని ఓర్సు శ్రీనివాసరావు తెలిపారు. అయితే నిందితుడిని కోర్టులో సరెండర్ చేశామన్నారు.కోర్టు వారు డ్రైవర్ వెంకట రెడ్డి ని కస్టడీ నిమిత్తం విజయ వాడ జైలు కు తరలించినట్లు వెల్లడిం చారు.క్రైం లో ఉన్న లారీ ఈ రోజు వరకు పోలీస్ స్టేషన్లో కనిపించలేదని ఆరోపించారు.లారీ గురించి మేము కోర్టులో సెర్చ్ వారెంట్ దాఖలు చేస్తామ ని తెలిసి మైలవరం ఎస్సై లారీని ఒక వారం రోజులపాటు స్టేషన్ పరిసరాల్లో లేకుండా దాచిపెట్టడం ఎంతవరకు సమంజసమని లాయర్ ప్రశ్నించారు. లారీని ఏ టైంలో ఎక్కడ దాచి పెట్టారో మాకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా తెలిసిం దని లారీని దొంగతనం చేసినట్టుగా మేము పోలీసులపై ప్రైవేటు కేసు వేస్తామని ఓర్సు శ్రీనివాసరావు మీడియాకి వెల్లడించారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ లో ఉన్న వాహనాల సంఖ్యను రికార్డు పరంగా తెలియపరచాలని కోరారు.

**మైలవరం ఎస్ఐ సుధాకర్ ని వివరణ:** ఈ కేసు విషయమై మైలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధాకర్ ను వివరణ కోరగా తనపై వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదన్నారు.అక్టోబర్ 7, 2024 న క్రైమ్ కు వినియోగించిన లారీని సీజ్ చేసి అదే రోజు కోర్టుకు అప్పగించడం జరిగిందని తెలిపారు.లారీని సీజ్ చేసిన సమయం నుంచి ఇప్పటివరకు తమ ఆధీనంలోనే ఉందని ఎస్ఐ స్పష్టంచేశారు.


## పాస్‌పోర్టు పోయినది

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, చిన్నగుడి సెంటర్ దగ్గర, డోరు నెం.4-234రు కాపురస్తురాలు చిల్లపల్లి రమేష్ గారి భార్య చిల్లపల్లి రూపారాణి అను నేను ది.31-10-2024వ తేదీన పెనమలూరు నుండి గాంధీనగర్‌లోని జిరాక్స్ సెంటర్‌కు వచ్చుచుండగా బ్యాగ్‌లో ఉంచిన పాస్‌పోర్టు నెం.ఎల్3760330, హైదరాబాద్‌లో ది.16-07-2013న జారీచేయబడిన ఒరిజినల్ పాస్‌పోర్టు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7729003086

# కమలాపురం డిసి మీద కన్నేసిన నేతలు

● కాగితకు కత్తి మీద సాము లా మారనున్న వ్యవహారం



**పెడన,నవంబర్ 13 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లో నీటి సంఘాల ఎన్నికల సందడి మొదలైంది. ఈ ఎన్నికల నిర్వహణకు గాను ఈనెల 20వ తేదీన నోటిఫికేషన్ వెలువడే ఉంది. ఇప్పటికే ఓటర్ల లిస్టులు తయారయ్యాయి. రెవెన్యూ అధికారులు 13వ తేదీన వాటిని పబ్లిష్ చేసే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో నీటి సంఘాల అధ్యక్ష పదవి కోసం అధికార పార్టీలోనే నాయకుల మధ్యపోటీ మొదలైంది. నువ్వా నేనా అంటూ పదవి కోసం పైరవీలు చేస్తున్నారు. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులు కోసం నాయకులు తెగ హయిరానా పడిపోతున్నారు. ఆయా ప్రాంతాల్లోని మండలముఖ్య నాయకులను ప్రసన్నం చేసుకుంటే పదవి ఖాయం అనే ఉద్దేశంలో కొంతమంది నాయకులు ఉన్నారు. నీటి సంఘాల అధ్యక్ష పదవులకు అలా ఉంచితే డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ )చైర్మన్ పదవి కోసం కూడా తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. ముఖ్యంగా కమలాపురం డిసి మీద నేతలు కన్నేసి ఉంచారు.రోజుకొక నాయకుడి పేరు తెర మీదకి వస్తుంది. టిడిపి తో పాటు జనసేన నాయకులు కూడా తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. ఈ డి సి పరిధిలో ఎనిమిది సంఘాల ఉన్నాయి. పెడన నియోజకవర్గానికి సంబంధించి కమలాపురం తో పాటు చెన్నూరు చేవేంద్ర పెనుమల్లి చోడవరం సంఘాలు ఉండగా కైకలూరు నియోజకవర్గం లోని మలపరాజుగూడెం వాడవల్లి వణుదుర్రు నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. గతంలో వాడవల్లి నీటి సంఘం అధ్యక్షుడు సూదాబత్తుల వెంకటేశ్వరరావు ( బూరగడ్డ వేదవ్యాస్ ఆశీస్సులతో )కమలాపురం సంఘం అధ్యక్షుడు గుడిసేవ సుబ్రహ్మణ్యం (కాగితవెంకటరావు ఆశీస్సులు తో )లు డి సీ చైర్మన్ లు గా పని చేశారు. ఇప్పుడు ఈ పదవి ఎవరికి ఇవ్వాలన్నా శాసనసభ్యుడు కేపీ కి కత్తి మీద సాము లాగే ఉండబోతుంది. గతంలో లాగా ఈసారి కైకలూరు నియోజకవర్గానికి ఈ పదవిని వెళ్ళనిచ్చేది లేదని అధికార పార్టీ నాయకులు అంటున్నారు. చూద్దాం ఏం జరగనుందో...

# రెండవ పంట దాళ్వా కు నీరు ఇవ్వాలి

● కాంగ్రెస్ నేత శౌంరి నాగరాజు డిమాండ్



**పెడన,నవంబర్ 13 (వార్తాప్రభ) :** రెండో పంట దాళ్వాకు సాగు నీరు ఇవ్వాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ చైర్మన్ శౌంరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గుర-ువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దాళ్వాకు నీటి కోసం రైతాంగం బంటుమిల్లిలో దీక్ష చేస్తున్న నేపథ్యంలో ఆయన వారికి మద్దతు పలికారు. ఈ సమస్య పరిష్కారం కోసం వెంటనే జిల్లా ఇరిగేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సాగునీటి కోసం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా తగురీతిలో స్పందించాలన్నారు. ఎన్నో ఏళ్ళు గా రెండో పంట లేకపోవడం వల్ల రైతులు ఆదాయాన్ని కోల్పోయారని అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే కాలయాపన జరిగిందని తెలిపారు. సమయం మించి పోకముందే ప్రకటన చేయాలని నాగరాజు డిమాండ్ చేశారు.

# పాలమూరు యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ని సత్కరించిన యాదవ విద్యా వంతుల వేదిక



**హైదరాబాద్,నవంబర్ 13 (వార్తాప్రభ) :** పాలమూరు యూనివర్సిటీ కి వైస్ చాన్సలర్ గా నూతనంగా నియమితులైన యాదవ జాతి ముద్దు బిడ్డ ప్రో. జి.ఎన్. శ్రీనివాస్ యాదవ్ ని యాదవ విద్యావంతుల వేదిక ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బైకాని బాలు యాదవ్,అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర కార్యదర్శి వై.రవికుమార్ యాదవ్,విద్యా వంతుల వేదిక జిల్లా ప్రెసిడెంట్ అంజయ్య యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్,దేవరకద్ర తాలూకా ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్,మద్దిలేటి యాదవ్,మనోహర్ యాదవ్,వెంకటేష్ యాదవ్,నాగరాజు యాదవ్, శ్రీను యాదవ్, మల్లయ్య యాదవ్, రామ్మోహన్ యాదవ్, పర్వతాలు యాదవ్, వెంకటేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు





**కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ - డిస్ట్రిక్ట్ 106 - రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన ముఖ్య అతిథులు డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు చేతుల మీదుగా ఐదుగురు నిరుపేద మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ అలై వనం శ్రీనివాస్ ,కన్స్యూమర్ కోర్టు జడ్జి చక్కా సుశీ ,డాక్టర్ రమా దేవి గవర్నర్ ఏరియా రెప్రజెంటేటివ్ అలై సతీష్, రీజనల్ సెక్రటరీ అలై శ్రీదేవి,ప్రెసిడెంట్ అలై బాలా త్రిపురసుందరి ట్రెజరర్ అలై రేవతి, క్లబ్ పీఆర్వో అలై మణి, క్లబ్ సభ్యులు అలై హేమలత,అలై సత్య కుమారి, అలై సంహిత,అలై దుర్గా ప్రసాద్ ,రేఖ, స్వాతి, స్వరూప్ లహరి,లి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జీవశాస్త్ర స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ రూపొందించిన 10వ తరగతి జీవశాస్త్ర స్టడీ మెటీరియల్ పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు జీవశశాస్త్రము నందు ఎక్కువ మార్కులు వచ్చుటకు ఈ స్టడీ మెటీరియల్ సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపురం ఉప విద్యాశాఖాధికారి ప్రభాకర శర్మ, జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ అధ్యక్షులు కాజులూరు మండల విద్యాశాఖాధికారి డి.డేవిడ్, మాకినీడి సూర్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు జిల్లా కలెక్టర్ ఉప్పలపాడు గ్రామ పర్యటన లో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి ఆటలలో రాణిస్తున్న తాడిబోయిన తాతారావు కుమార్తె తాడిబోయిన శ్రీలక్ష్మీ ని ప్రత్యేకముగా అభినందిస్తున్న చిత్రం

**-ఉప్పలపాడు,నవంబర్ 13 (వార్తాప్రభ) :**

# ప్రభుత్వ విప్ గా పదవి చేపట్టిన తంగిరాల సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



**కంచికచర్ల,నవంబర్ 13 (వార్తాప్రభ) :** నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా కంచికచర్ల పట్టణ తెదేపా కార్యాలయం నందు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటు పడ్డారని అదే తరహాలో నేడు శాసన సభ్యురాలుగా తంగిరాల సౌమ్య కూడా నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కాంక్షిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న మన ఎమ్మెల్యే సౌమ్య కు తన ప్రతిభను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విప్ పదవి బాధ్యతలను అప్పగించారు అందుకుగాను కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ తెదేపా అధ్యక్షులు వేమా వెంకటరావు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్త ఓంకార్ నంబూరు నాగేశ్వరరావు శేషం కనక రత్నం కొండూరు శరత్ నగరికంటి ఏసోబు జల్లి విల్సన్ జిల్లేపల్లి బుజ్జిబాబు దాసరి రాము జల్లి ఏసోబు గొర్రెపాటి గాంధీ పంచాయతీ వార్డు మెంబర్ గూడవల్లి గణేష్ గొర్రెపాటి సతీష్ మంగళ పూడి ప్రవీణ్ వేజెండ్ల కృష్ణ కొల్లికొండ మోహన్ జంపని రాజేంద్రప్రసాద్ తోట మల్లికార్జునరావు ఐ టీడీపీ నాయకులు శేషు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గాప్రసాద్ కు లోకేష్ ఫౌండేషన్ ఘన నివాళులు..



**కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు స్వర్గీయ మండపాక దుర్గాప్రసాద్ 31వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, కర్రి వీరబాబు మండపాక దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు దుర్గాప్రసాద్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు ఏర్పరచిన భోజనాలను అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా 909వ రోజు పేదలకు భారీ ఎత్తున అన్నదానం చేశారు. అదేవిధంగా ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ రాజు కాకినాడ నగర కార్యదర్శి కాసులు ఏర్పర్చిన ఐదు కేజీల బియ్యం బ్యాగులు, మహిళలకు చీరలు పంపిణీ జరిగింది. సుబ్బు మాట్లాడుతూ 2014లో ఫౌండేషన్ ఏర్పరిచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన దుర్గాప్రసాద్ మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు కొనసాగిస్తున్నామన్నారు.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి అండగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కాకినాడ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు తాతగారు చోడిశెట్టి అప్పారావు స్వర్గస్తులైన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్, మండపాక నాగ బాబు, కర్రి వీరబాబు, మండపాక సీతామహాలక్ష్మి, మండపాక సాయిరాం, మండపాక శ్రీను వారి కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 65వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

● టాటా ఏసీ ట్రక్ ఆటో నీ ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు



**కంచికచర్ల,నవంబర్ 13 (వార్తాప్రభ) :** హైదరాబాదు నుండి విజయవాడ వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఏ పీ 39 వి 9855 పరిటాలహైవే వద్దకు రావటంతో రోడ్డుపక్క ఆగి టైరు పంచర్ వేసుకుంటున్న టీ ఎస్ 04 యు బి 6201 అను టాటా ఏసీ ట్రక్ ఆటోను వెనుక నుండి బస్సు ఢీ కొట్టిందని సమాచారం తెలుసుకున్న కంచికచర్ల ఎస్ ఐ బోనగిరి రాజు పోలీసు సిబ్బంది ఘటనా స్థలం వద్దకు చేరుకొని బస్సు డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం జరగలేదని డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి అని బస్సులోని ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని ఎస్ ఐ బోనగిరి రాజు తెలిపారు

# పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం ఎప్పుడు మంచి స్థానం కల్పిస్తుంది డా.చప్పిడి



**కాకినాడ రూరల్,నవంబర్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విడుదల చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు అభిమానులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరున్ని ల దర్శించుకున్న శ్రీ కమలానంద భారతి స్వామి



**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామి తన శిష్యులతో కలసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ కమలానంద భారతి స్వామికి ఆలయ వేదపండితులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించండి..



**తిరువూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని 17వ వార్డు పరిధిలోని సాయి రాఘవ కాలనీలో నెలకొన్న వివిధ సమస్యల గురించి బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జి. కస్తూరి బాయితో వివరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సామజిక కార్యకర్త యం. రాం ప్రదీప్ కోరారు.

# గిరిప్రదక్షిణలో పెద్ద ఎత్తున భక్తులు



**ఆగిరిపల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీ శోభనాచలుని గిరి ప్రదక్షణ బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. శోభనాద్రి చుట్టూ స్వామి వార్లను పల్లకిలో కూర్చుండబెట్టి ప్రదక్షణ నిర్వహించారు. భక్తుల గోవింద నామాల హర్షద్వానాల మధ్య స్వామివార్లను అయ్యప్ప, భవాని మాలాదారులతో పాటు భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు.ముందుగా ఆలయం ప్రాంగణంలో మూడు పర్యాయాలు ప్రదక్షిణాలు నిర్వహించి, గిరి ప్రదక్షిణ కు బయలుదేరారు. సుమారు మూడు గంటలపాటు గిరి ప్రదక్షిణ కొనసాగింది. దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# రైల్వే స్టేషన్ లో ఇన్స్పెక్షన్ నిర్వహించిన సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్





**గూడూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** గూడూరు రైల్వేస్టేషన్ ని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలాపల్లి రాంబాబు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఈ క్రమములో స్టేషన్ లోని బుకింగ్ ఆఫీస్ లోని సూపర్వైసర్ ని మరియు స్టాఫ్ ని డ్యూటీ సంబందించిన వివరాలు, డిజిటల్ ట్రాన్సక్షన్స్ మరియు స్టాఫ్ సమస్యలు అడిగితెలుసుకుని పలు సూచనలు, సమస్యలకు సానుకూలంగా స్పందించడం జరిగింది. మరియు పలు ఆహార స్టాల్స్ నుతనిఖీ చేసి వాటి నాణ్యత, డేట్స్ మరియు రేట్ చూడడం జరిగింది. ప్రయాణికులు వెయిటింగ్ హాల్స్ మరియు ఇతర ప్రయాణికులు ఏమినిట్స్ గురుంచి సంబందించిన సూపర్వైసర్స్ ని అడిగి తెలుసుకొని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేషన్ సూపెర్వైసర్స్ మరియు హెడక్వార్టర్ & సెక్షన్ కమర్షియల్ సూపెర్వైసర్స్ పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయండి

● సత్తుపల్లి లో బైక్ ర్యాలీను విజయవంతం చేయండి -హెచ్.హరీష్.



**సత్తుపల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ తెలంగాణరాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. జాతీయ ఉపాధ్యక్షులు కోర్ కమిటీ సభ్యులు. లంక వెంకటేశ్వర్లు. ఎల్ వి ఆర్. మాదిగ పాల్గొ న్నారు. సమావేశంలో చలో హైదరాబాద్ లో బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకై నిండు అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేను వర్గీకరణకు అనుకూలమే అని ప్రకటించడం జరిగింది. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాల నోటిఫికేషన్ వర్గీకరణ అయ్యేంతవరకు ఏ నోటిఫికేషన్ ఇవ్వవద్దని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామాలలో ఇల్లు,ఇంటి స్థలం లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వని వారికి గ్రామాల వారీగా సమాధుల స్థలంలేని గ్రామాలకు. వెంటనే స్థలంచూపించాలి. సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిలు. హెచ్ హరీష్. మాదిగ. హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ. మాట్లాడుతూ. ఈనెల 19న. సత్తుపల్లి మండలం నుండి. బైకు ర్యాలీ జరుగును. ఈ బైక్ ర్యాలీకి నియోజకవర్గ ప్రజలు. ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాల నాయకులు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షులు వేల్పుల జానీ మాదిగ. వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు మాదిగ. నాగరాజు మాదిగ. అశోక్ మాదిగ. కృష్ణమూర్తి మాదిగ. రాజేష్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో సెక్యూరిటీ గార్డు లకు ఈఎస్ఐ కార్డులు, బకాయి పిఎఫ్ లు చెల్లించాలి

● పార్కింగుకు స్థలం కేటాయించాలి



**కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డు వం-ర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు కే.రామయ్య అధ్యక్షతన ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్,ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. మోహన్ రావు, బి. స్వామి బాబులు హాజరయ్యారు.ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు తక్షణమే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని,ఐ పిఎఫ్ పాత బకాయిలు , బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ కార్మికులకు జీవోలు ప్రకారంగా జీతాలు అమలు చేయాలని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రోజుకు 3 వేల వరకు పేషెంట్లు వైద్య చికిత్స కొరకు వస్తూ ఉంటారని,వారికి కనీసం బైక్ పార్కు చేసుకునే స్థలం కర-వైందని,రోడ్ల పై పార్కింగ్ చేస్తుంటే బైకులు దొంగలిస్తున్నారని, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ప్రత్యేక అధికారైన జిల్లా కలెక్టరు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని బైక్ పార్కింగ్ కు స్థలం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని, పార్కింగ్ స్థానం లేనందున సెక్యూరిటీ గార్డులుపై దాడులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఆస్పత్రిలో పేషెంట్లు నిరుపేద కుటుంబాలు కలిగిన వారే అధికంగా వస్తుంటారని అటువంటి వారి దగ్గర ఆసుపత్రి ఆవరణంలో ఉన్న షాపుల్లో వస్తువులు అమ్మకపు దారులు నిలువు దోపిడీ చేస్తు అధిక ధరలు అమ్ముతున్నారని, అధిక ధరులు నియంత్రించాలని, వాటిపై పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు.మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు స్వామి బాబు,మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గా అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత ఈ యూనియన్ కు ఉన్నదని, ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించుకుంటామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పెండింగులో ఉన్న పరికరాల విషయంపై సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్,జాన్ బాబు,మధు,శ్రీదేవి, రమణమ్మ,వెంకటేష్, భాగ్యలక్ష్మి,అప్పన్న, రాము,లోవ,పెంకె పద్మావతి,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన సరగల రాజశేఖర్ బాబును వారి గృహంలో సన్మానించి, అభినందనలు జరుపుతున్న దళిత మీడియా ట్రస్ట్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మూల్పూర్ మాణిక్యరావు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, తోడేటి నీలాంబరం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

**-బాపట్ల,నవంబర్ 13 (వార్తాప్రభ) :**

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల పక్షపాతి!!

■ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ■ రైతులను మోసం చేసే అధికారుల, దళారుల తాటతీస్తాం ■ రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల పక్షపాతి అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలోని ఎగ్లాస్పూర్, ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి, మూర్మూర్, ఎల్లంపల్లి గ్రామాలలో ఐకేపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం



చారు ఎమ్మెల్యే రాష్ట్రవు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.......సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వడ్లను అమ్మే ఏ రైతు ఒక్క రూపాయి కూడా నష్టపోవద్దు అని అధికారులకు రామగుండం ఎమ్మెల్యే ఆదేశించారు. రుణమాఫీతో రైతు కన్నీళ్లు తుడిచిన సీఎం రేవంత్ రెడ్డి రైతును రాజు చేయాలని సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే అందజేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు తన ధాన్యం అమ్మిన మూడు రోజుల్లో పంట డబ్బులు రైతు ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులను మోసం చేసే విధంగా తూకంలో కోత విధిస్తే ఎమ్మెల్యే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మార్వో, అధికారులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# దిమాక్ లేని మాటలతో ఒరిగేదేంటి!!

■ ఎమ్మెల్యే ఆలోచనలతో సరితూగే నాయకుడు రామగుండంలో పుట్టలేదు ■ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్న రాజ్ ఠాకూర్ ■ గోదావరిఖని కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**దిమాక్ లేని మాటలతో ఒరిగేదేంటి అని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు గోదావరిఖని కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్. ఎవరికి వారు సమావేశాలు ఏర్పాటు చేసి రామగుండం ఎమ్మెల్యేను టార్గెట్ చేస్తూ కనీస అవగాహన లేని విమర్శలు చేస్తున్న నాయకులు కౌశిక హరి, కోరుకంటి చందర్లకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు తిప్పారపు శ్రీనివాస్. ఎమ్మెల్యే ఆలోచనలతో సరితూగే నాయకుడు రామగుండంలో పుట్టలేదు అని అన్నారు. అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్న రాజ్ ఠాకూర్ అని కొనియాడారు. అభివృద్ధి నేపథ్యంలో ఆక్రమిత, ఇబ్బందికర నిర్మాణాలు కూల్చి వేయడం సబబేనని అన్నారు.

# జర్నలిస్టు రాహుల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి, మహా పడి పూజ



**శేరిలింగంపల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ):**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ లో ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి రాహుల్ ఆధ్వర్యంలో వారి స్వగృహం లో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,అయ్యప్ప స్వాములు,పాత్రికేయ మిత్రులు మరియు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,పోతుల రాజేందర్,ఇబ్రహీం మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న తొగుట పీఠాధిపతి శ్రీ మాధవ నంద స్వామి

**వేములవాడ నవంబర్ 13: (వార్తాప్రభ):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం తొగుట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద స్వామి దర్శించుకున్నారు. మాధవ నంద స్వామి ఆలయంలోకి రాగానే ఆలయ అర్చకులు, ఈవో వినోద్ రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతి స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అద్దాల మండపంలో పీఠాధిపతి అర్చకులకు, అధికారులకు ప్రసాదం అందించారు.

# రైతు రాజు అంటారు అంగడిలో మాత్రం బికారా?

■ సుజాతనగర్ లో తేమ పేరుతో పత్తి ధర తగ్గింపు ■ కొనుగోలు కేంద్రంలో జాప్యం ■ అధికారుల పర్యవేక్షణ శూన్యం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**దేశానికి వెన్నెముకే రైతే రాజు అంటారు అన్నదాతకు శాపంగా మారి పత్తి కొనుగోలు వ్యాపారులకు వరంగా మారుతున్నది పత్తి సేకరణ వద్ద కమీషన్ ఏజెంట్లు, చిల్లరకాంటా వ్యాపారులు..మిల్లుల్లో యజమాన్యం అందరూ కలిసి రైతుల వద్ద పత్తిలో తేమ ఆధారంగా ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు అని అంటున్నా రైతులు అధికారులు పట్టించుకోకపోవడంతో



పత్తి నాణ్యత ఉన్నా వ్యాపారులు మాత్రం ధర తక్కువకే కొనుగోలు చేస్తున్నారని మండలంలో పత్తి వ్యాపారులు అందరూ కుమ్మక్కై మధ్యవర్తులతో కలిసి నాణ్యమైన పత్తికి కూడా సవాలక్ష వంకలు పెట్టి ధర తగ్గించి కొంటున్నారంటున్న రైతులు వాస్తవానికి 8శాతం తేమ ఉంటే ఒక్కో శాతానికి రూ.75 తక్కువగా కొనుగోలు చేయాలన్న నిబంధన లు ఉన్నాయి కానీ ప్రైవేటు మిల్లుల్లో యాజమాన్యాలు ఏజెంట్లు, మధ్యవర్తులు రైతులు లోడు వేసుకొని వచ్చినప్పుడు ఒకరేటు లోడ్ దించినంక రైతులకు తక్కువ ధరకే డబ్బు చేతిలో పెడుతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి దీంతో ఒక్కో రైతు రూ.1000 నుంచి రూ.2000 వరకు నష్టపోతున్నామని అంటున్నారు ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ శాతాన్ని సూచించే యంత్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అటు మిల్లుల్లో, ఇటు చిల్లర కాంటాల వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు. ఒక్కో చోట నాణ్యతాప్రమాణాలు బాగానే ఉన్నా.. తేమ యంత్రాల్లో మాయాజాలంతో రైతన్న నెత్తిన టోపీ పెడుతున్నారు. వాహనాల డ్రైవర్లకు కమీషన్లు ముట్టజెప్పి రైతులు తెచ్చిన పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు సంబంధితఅధికారులు పర్యవేక్షణ లోపంతో రైతులకు మోసం జరుగుతుందని రైతు మోసం చేసి పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు రాజు అంటారు అంగడిలో మాత్రం బికారిని చేస్తున్నారు అని వాపోతున్న రైతులు

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయం!!

■ డివిజన్ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం ■ 24/7, 365 డేస్ అందుబాటులో కార్పోరేటరుగా ఉంటున్నా ■ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయం అని తెలిపారు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలో మంచినీటి పంపు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మీడియాతో మాట్లాడారు. డివిజన్ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం అని అన్నారు. 24/7, 365 డేస్ అందుబాటులో కార్పొరేటరుగా ఉంటున్నా అని అన్నారు.

# మోడల్ స్కూల్ బిల్డింగ్ ను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలి

■ వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**వలిగొండ: నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లోతుకుంట పట్టణం లో ఉన్న ఆదర్శ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఏర్పాటు చేసిన మోడల్ స్కూళ్ల బిల్డింగ్ వర్క్ లను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు.బిల్డింగ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకముందే ప్రారంభించడం వలన తరగతి గదిలో టీచర్లు క్లాస్ బోధిస్తున్న సందర్భంలోనే కోతులు వస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను భయాందోళన లకు గురి చేస్తున్నారన్నారు అదేవిధంగా మోడల్ స్కూల్ లోని బాలుర మూత్రశాలలు లేక విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలోని మూత్రశాలలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసోల్ల నరేందర్,ఎండి ఫర్దిన్,వనం భాను,వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో పాత్రికేయుడు సైతం!!

■ అన్నదానం చేయడం అయ్యప్పస్వామి ఆశీర్వాదం ■ సమాజంలో ఏ ఒక్కరికైనా చేయూత ఇచ్చే విధంగా బ్రతకాలి ■ సీనియర్ జర్నలిస్ట్ నిట్టూరి జీవన్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాజ సేవలో పాత్రికేయుడు సైతం తన మానవతా హృదయాన్ని చాటుకున్నాడు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని పోచమ్మ మైదానంలో శ్రీ ధర్మశాస్త్ర 41 రోజుల నిత్యాన్నదాన వేదిక కార్యక్రమంలో ఆరవ రోజు సూర్య



దినపత్రిక సీనియర్ జర్నలిస్టుల జీవన్ బాబు దాతగా వ్యవహరిస్తూ నిరుపేదల కడుపు నింపారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేసిన జర్నలిస్ట్ జీవన్ బాబు మీడియాతో మాట్లాడుతూ.....అన్నదానం చేయడం అయ్యప్పస్వామి ఆశీర్వాదం అని అన్నారు. సమాజంలో ఏ ఒక్కరికైనా చేయూత ఇచ్చే విధంగా బ్రతకాలి అని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా పేదల కడుపు నింపుతున్న అన్నార్తుల ఆకలి తీర్చుకున్న అన్నదాన ప్రభువు అయ్యప్ప స్వామి స్వరూపమైన శ్రీధర్మశాస్త్ర నిత్యాన్న వేదిక నిర్వాహకులు కౌటం బాబు సేవలు వెలకట్టలేనివి అని ప్రశంసించారు.

# "స్కూల్ అసిస్టెంట్ కు ఓయూ డాక్టరేట్ అందుకున్న" బోనాల మహేష్



**అడ్డగూడూరు: నవంబర్ 13 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని జానకీపురం వాసి బోనాల మహేష్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందుకున్నారు. ఓయూ వ్యాయామ విద్య విభాగంలో ప్రొఫెసర్ సునీల్ కుమార్ పర్యవేక్షణ లో "ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ ప్లేయర్స్ అనే టాపిక్ మీద పరిశోధన చేసి పి హెచ్ డి పూర్తి చేశారు. ప్రస్తుతం బోనాల మహేష్ పల్లెర్ల జెడ్పి హెచ్ఎస్ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తన పీ హెచ్ డి కి డాక్టరేట్ కు సహకరించిన ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# మూడు రోజుల పాపకి అనారోగ్యం

43000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు, సెక్యూరిటీ గార్డ్స్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** సింగరేణి కొత్తగూడెం ఏరియా కొత్తగా నియమితమైన జిఎం సెక్యూరిటీ గా లక్ష్మీనారాయణ





తన కూతురు జన్మించి మూడు రోజులు అయింది ఆ పాపకి అనారోగ్య రీత్యా బాగోలేదు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజ్, సింగరేణి సెక్యూరిటీ గార్డ్స్ ఎస్,పి సి గాడ్స్, ప్రైవేట్ గాడ్స్, సింగరేణి బాయ్స్ చిన్ననాటి క్లాస్మేట్స్ , ఎస్టేట్ డిపార్ట్మెంట్ ఎజిఎం ఎఫ్,ఎ, ఏరియా జిఎం జిఎం సెక్యూరిటీ, ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి పర్సనల్ డిపార్ట్మెంట్ కేశవరావు , సివిల్ ఏజీఎం రామకృష్ణ జిఎం ఆఫీస్ ఆల్ హెచ్వోడీస్ ఎస్, పిసి డిపార్ట్మెంట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో 43000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా వారి అందరికీ సెక్యూరిటీ గాడ్ లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కులగణన సర్వేకు అందరు సహకరించండి

■ సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని



వర్గాల ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని అన్నారు. విద్యావంతులు కూడ కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే మక్కాన్ డేరింగ్ అండ్ డాషింగ్ లీడర్!!"

■ మాజీ ఎమ్మెల్యే చందర్ వక్ర బుద్ధి రాజకీయం మానుకో ■ 10 ఏండ్ల కాలంలో సాధించింది శ్వేతపత్రం విడుదల చేయండి ■ టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డేరింగ్ అండ్ డాషింగ్ లీడర్ అని తెలిపారు టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్. ఈ మేరకు బుధవారం పత్రికా



ప్రకటనలో రామగుండం నియోజకవర్గ తాజా పరిణామాలపై ప్రకటన విడుదల చేశారు లీడర్ ప్రకాష్. మాజీ ఎమ్మెల్యే చందర్ వక్ర బుద్ధి రాజకీయం మానుకో అని హెచ్చరించారు. 10 ఏండ్ల కాలంలో సాధించింది శ్వేతపత్రం విడుదల చేయండి అని డిమాండ్ చేశారు. భారీ మెజారిటీతో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకున్న ప్రజానికంను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు కార్యక్రమాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు నాయకులు ప్రకాష్.

# దేశాయిపేటలోని బీరప్ప దేవాలయంలో పూజలు చేసిన మంత్రి



**వరంగల్ నంబర్ 13 (వార్త ప్రభ)** దేశాయిపేటలోని బీరప్ప దేవాలయం నవీకరణ అనంతరం బుధవారం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మంత్రి సురేఖ బీరప్ప, అక్క మహంకాళి, పోషమ్మ, నాగమయ్య దేవతల విగ్రహావిష్కరణ పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు మంత్రి సురేఖకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ నిర్వాహకులు మంత్రి సురేఖను సత్కరించారు.

# ఎడిటోరియల్

## నో ఇంపాక్ట్... వైసీపీని లైట్ తీసుకున్న కూటమి

స్వయం కృతాపరాధం అని అందుకే అంటారు. ఎవరి ఆలోచనలతో వారే దెబ్బ తింటారు. రాజకీయాలలో చూస్తే కనుక నిర్ణయాలు చాలా ప్రభావితం చేస్తాయి. సమయానుకూలంగా ఎప్పటికపుడు తమ డెసిషన్లు ఉండాలి. వాటిని జనంతో కనెక్ట్ అయ్యేలా చూసుకోవాలి. ఏ డెసిషన్ తీసుకున్నా నేనూ నా ఇష్టం అనుకోవచ్చు.కానీ రాజకీయాలలో అలా కుదరదు, అది జనంతో కనెక్ట్ అయి ఉంటుంది. వారి పాయింట్ ఆఫ్ వ్యూ లో కూడా ఆలోచించి సర్వ సమగ్రంగా డెసిషన్ ఉండాలి. ఒక వేళ తప్పు చేసినా అది ఒప్పు అని జనం అనుకునేలా ఉండాలి. వైసీపీ విషయానికి వస్తే అసెంబ్లీని బాయ్ కాట్ చేయడం అన్నది పూర్తిగా అధినేత జగన్ నిర్ణయంగానే అంతా చూస్తున్నారు.ఆ పార్టీలో జగన్ కాకుండా పది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో కూడా భిన్న వాదనలు ఉన్నాయన్న మాట ఉంది. మరో వైపు చూస్తే అసెంబ్లీకి రాకపోవడం అన్న దాంటో సరైన పాయింట్ అయితే వైసీపీ జనం ముందు ఉంచలేకపోతోంది. మైకు ఇవ్వరు అన్నది ఒక్కటే పాయింట్ గా చెబుతోంది. సభకు వస్తే కదా మైకు ఇచ్చేదో లేదో తెలుస్తుంది అన్నది జనాంతికమైన మాట.ఇక ప్రతిపక్ష హోదా కావాలి అని వైసీపీ అడగడం కూడా బూమరాంగ్ అవుతోంది. పదవులు హోదాలు ఉంటేనే తప్ప సభకు వెళ్లరా అన్న అర్థాలు కూడా జనంలోకి పోయేలా ఉన్నాయి. ఏపీలో కూటమి తొలి బడ్జెట్ ని ప్రవేశపెట్టింది. ఆ బడ్జెట్ మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాటి విషయంలో చర్చించి సభలో ప్రభుత్వాన్ని ఎండగట్టే చాన్స్ అయితే వైసీపీ పోగొట్టుకుంది అనే అంటున్నారు.ఇక వైసీపీ సభకు అటెండ్ కాలేదు అన్న దాని మీద ఒకరిద్దరు మంత్రులు కొద్దిగా రియాక్ట్ అయ్యారు తప్ప ఆ మీదట వదిలేశారు. కాంగ్రెస్ చీఫ్ షర్మిల మాత్రమే దాని గురించి గట్టిగా రెట్టిస్తోంది. టీడీపీ కూటమి పెద్దలు అయితే వైసీపీ సభకు రాకపోవడాన్ని అసలు పట్టించుకోవద్దు అన్నట్లుగానే ఉన్నారని అంటున్నారు.ఎమ్మెల్యేలకు అవగాహనా సదస్సుని నిర్వహించిన సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ సభలో ప్రతిపక్షం లేదని అనుకోవద్దు, మనకు మనమే ప్రజలకు జవాబు దారీగా పనిచేద్దామని చెప్పారు. అంతే కాదు ప్రజలకు ఏది అవసరమో దానిని గురించి ప్రతీ శాసనసభ్యుడూ సభలో మాట్లాడాలని ఆయన కోరారు.ఇక ప్రతిపక్షం సభకు రావడం లేదు అన్న దానిని ఒక్క మాటలో తేల్చేశారు. వారికి బాధ్యత లేదని బాబు చెప్పడం బట్టి చూస్తే రేపటి రోజున ఏ సందర్భంలో అయినా వైసీపీని ఈ విధంగానే కార్నర్ చేయడానికి టీడీపీ కూటమి నిర్ణయించిందని అంటున్నారు.ఇక అసెంబ్లీలో మొత్తం 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారితోనే సభ మొత్తం నిండిపోతోంది. ఇక ప్రజా సమస్యల మీద మేము ప్రశ్నిస్తామని బీజేపీ అంటోంది.జనసేన టీడీపీ నుంచి కూడా పలువురు ఎమ్మెల్యేలు ప్రజా సమయ్సల మీద గళం విప్పడానికి రెడీ అవుతున్నారు. దాంతో సభలో సరైన ప్రశ్నలు రావాలే కానీ అర్థవంతమైన చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే ఒకటి రెండు రోజులు మాత్రమే వైసీపీ సభకు హాజరు కాలేదని అంతా అనుకునే పరిస్థితి ఉంది. ఇపుడు మెల్లగా సభ అంటే ఆ మూడు పార్టీలదే అన్నది అర్థం అవుతున్న వేళ వైసీపీ బాయ్ కాట్ ని జనాలు మరచిపోయే పరిస్థితి ఉంది. మొత్తానికి చూస్తే సభకు వైసీపీ గైర్ హాజరు వల్ల ఏ రకమైన ఇంపాక్ట్ అన్నది పడడం లేదని కూడా అంటున్నారు.ఇక అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తే ప్రతిపక్ష హోదా మీద ప్రభుత్వం ఆలోచిస్తుందా అంటే అది అతి పెద్ద డౌట్. ఆ విధంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి అయితే చేయలేరు, మరో వైపు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయమని స్పీకర్ సెక్రటరీని అసెంబ్లీ సెక్రటరీని ఆదేశించింది. నాలుగు వారాలు గడువు ఇచ్చింది. ఇది ఒక ప్రాసెస్ గా నడుస్తుంది.ఈ విషయంలో స్పీకర్ ఆఫీస్ తన విచక్షణతో పనిచేస్తుంది కాబట్టి ఎవరూ ఎవరినీ అక్కడ ఆదేశించలేని పరిస్థితి. మొత్తానికి చూస్తే వైసీపీ తనకు తానే తగ్గి అసెంబ్లీకి వస్తే ఓకే కానీ ఇక మీదట ఎవరూ రావాలని కోరేదీ ఉండదు, పిలిచేది ఉండదని అంటున్నారు. సో వైసీపీ తానుగా పొలిటికల్ గా ఐసోలేట్ అయ్యే డెసిషన్ గానే దీనిని విశ్లేషిస్తున్నారు.

## సంపూర్ణ భగవద్గీత పారాయణం

**మచిలీపట్నం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చిలకలపూడి లోని స్వామివారి కళా వేదికపై సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు స్వర్ణ పతక గ్రహీతలు మధుర



గాయని జొన్నలగడ్డ మాధవి బృందం 700 శ్లోకాలను మృదుమధురంగా సుస్వరంగా వినిపించారు కళాకారులను ఉత్సవ కమిటీ ప్రతినిధులు చలమలశెట్టి నరసింహారావు ఆలయ నిర్వాహకులు టేకి నరసింహం గొర్రెపాటి గోపీచంద్ డీఎస్పీ మహబూబ్ ఎస్సై పద్మావతి పూలమాలలతో అభినందించారు

## గొల్లపల్లి పందలవాగు స్వల్ప ఉధృతి



**చేజర్ల నవంబరు 13 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి వద్ద గల పందల వాగు రెండు రోజులపాటు కురుస్తున్న వర్షం కారణంగా బుధవారం స్వల్ప ఉధృతి కొనసాగింది.చేజర్ల నుంచి సంఘం పోయే ప్రధాన రహదారి కావడంతో ఈ వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.ఎగువ ప్రాంతాల నుంచి నీరు రావడంతో ఈ ఉధృతి కొనసాగింది.కొంత సమయం రాకపోకలు నిలిచిపోయాయి.వర్షం తగ్గడంతో ప్రస్తుతం స్వల్ప ఉధృతి కొనసాగుతుంది.



బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్ గా నియమితులైన సలగల రాజశేఖర్ గారికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముల్పూరు మాణిక్యారావు
**–వార్తా ప్రభ, బాపట్ల**

# డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

■ ఒకే జిల్లాకు ఒకే పేపరు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ■ వెనుక బడిన జిల్లాలకు ఉపాధ్యాయ పోస్టులు పెంచాలి. ■ ఖాళీ పోస్టుల పై శ్వేతపత్రం విడుదల చేయాలి.
■ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర డిమాండ్




**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ పేటలోనీ దాసరి భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేక అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఎస్సీ నోటిఫికేషన్ పేపర్ లకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో ప్రతీ జిల్లాకు ఆరు వందల యస్ జిటి చొప్పన పెంచి వెయ్యి పోస్టుతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఎం చంద్రబాబు మొదట్లో డిసెంబర్ నెలలోపు డీఎస్సీ పరీక్షలు పూర్తి చేస్తామని ప్రకటించారని, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం.గత ఆరు సంవత్సరాలుగా డిఎస్సీ నోటిఫికేషన్ రాలేదని కూటమి ప్రభుత్వం వస్తే నోటిపికేషన్ ఇస్తారని బావించి నిరుద్యోగులు అత్యధిక సీట్లలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని గుర్తు చేశారు.త్వరలో ఎమ్మెల్సీ (టీచర్) ఎన్నికలు, తరువాత ఎమ్మెల్సీ (గ్రాడ్యుయేట్స్) ఎన్నికలు ఇలా వరుసగా ఆటంకాలు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా వ్యవహారించాలని విజ్ఞప్తి చేశారు. డిఎస్సీ నోటిఫికేషన్లో ఏ జిల్లాకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఒక జిల్లాకు ఓకే పేపర్ వచ్చే విధంగా పరీక్షలు నిర్వహించాలని శ్రీకాకుళం, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో ప్రతీ జిల్లాకు ఆరు వందల యస్ జి టి,పోస్టులు చొప్పన పెంచి వెయ్యి పోస్టుతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, పరీక్ష తేదీ, ఫలితాల తేదీ, నియామక పత్రాల తేదీలను కూడా ప్రకటించాలని, గతంలో జరిగిన ఘటనలను గమనంలోకి తీసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా అభ్యర్థులకు న్యాయం జరిగేలా నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రభుత్వ శాఖల్లో 2,35,794 పోస్టులు ఖాళీ ఉన్నాయని గత ఆరు సంవత్సరాలు గా నోటిఫికేషన్లు లేకపోవడం వలన అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వయోపరిమితి కూడా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరు సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేకపోవడం వలన వేలాదిమంది నిరుద్యోగులు వయోపరిమితి మించి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయారని వారిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి చంద్రబాబు నాయుడు 8 క్యాబినెట్ సమావేశాలు జరిగిన నిరుద్యోగ సమస్య మీద చర్చించకపోవడం శోచనీయమని జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్య మీద చర్చించి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య విజయవాడ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, జిల్లా డిప్యూటీ కార్యదర్శి పేయ్యల పృద్వి రాజ్, మమత, పాల్గొన్నారు.

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ళ నరసాయమ్మ కన్నుమూత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13: (వార్తా ప్రభ ప్రతినిధి)** బ్రిటిష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా వారిని దేశం నుంచి తరిమికొట్టాలనే దృడ సంకల్పంతో బాంబులు సైతం తయారుచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆమె వయసు 95 సంవత్సరాలు. ఆమె భర్త దివంగత రాంపిళ్ళ సూర్యనారాయణ కూడా ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు. నరసాయమ్మకి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కుమారులు హనుమత్ పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ. రెండవ కుమారులైన రాంపిల్ల జయప్రకాష్( జే పీ) స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు .ఇక మూడవ కుమారుడు గౌరీ శివశంకర్ కొత్తపేటలోని ప్రముఖ దేవాలయమైన పంచముఖ ఆంజనేయ స్వామి వంశపారంపర్య ధర్మకర్తగా ఉన్నారు. కుమార్తె తమ్మిన గౌరీ బాయి వ్యాపార రంగంలో సేవలు అందిస్తున్నారు.స్వాతంత్ర పోరాట సమయంలో సాయుధ పోరాటం ద్వారా తెల్లదొరలను ఎదుర్కోవాలనే లక్ష్యంతో తన భర్త సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ తో కలిసి ఆయన అర్ధాంగిగా విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఉన్న కొండపై నరసాయమ్మ బాంబులు తయారు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం నరసాయమ్మ – సూర్యనారాయణ దంపతులపై బెజవాడ బాంబు కుట్ర కేసు పెట్టి అరెస్టు చేయడం జరిగింది. కొన్ని నెలలపాటు బ్రిటిష్ వారు నరసాయమ్మను జైలులో నిర్బంధించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో నాటి సమరయోధులతో కలిసి పెద్ద ఎత్తున పండుగ చేసుకున్న ఉదంతంలో నరసాయమ్మ పాల్గొన్నారు. అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో తన భర్త సూర్యనారాయణ తో కలిపి నరసాయమ్మ కూడా జైలు జీవితం గడిపారు. అప్పుడు జైలులో ఉన్న సమయంలో ఆమె రాంపిళ్ళ జయప్రకాష్ కు జన్మనిచ్చారు. అటుపై దేశ అభ్యున్నతికి గాంధీ మార్గమే ఉత్తమమని తలంచి గాంధీ దేవాలయాన్ని స్థాపించారు. గాంధీ దీక్షలను ప్రచారం చేశారు. స్వాతంత్ర్య అనంతరం కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ సలహా మండలిలో నరసాయమ్మ కు స్థానం కల్పించడంతో ఆమె స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేశారు. స్వాతంత్ర సమరయోధులకు పెన్షన్ భారీగా పెంచడంలో నరసాయమ్మ పాత్ర ఎనలేనిది. అలాగే దేశంలోని పలు రాష్ట్రాల్లో స్వాతంత్ర సమరయోధులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పలు సదుపాయాలను కల్పించడంలో నరసాయమ్మ ప్రముఖ పాత్ర వహించారు. గతంలో నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, రామనాథ్ కోవింద్ వంటి ప్రముఖుల చేతుల మీదుగా నరసాయమ్మ పలుమార్లు సత్కారాలను అందుకున్నారు. స్వాతంత్ర సమరయోధురాలు నరసాయమ్మను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పలు సందర్భాల్లో సముచిత రీతిన సత్కరించడం జరిగింది. అనేక జాతీయ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని తన ప్రసంగాల ద్వారా జాతిని ఉత్తేజితం చేశారు. తన మామగారు సయ్యద్ రాంపిళ్ళ అప్పలస్వామి గారు నెల కొల్పిన సయ్యద్ అప్పలస్వామి కళాశాల అభివృద్ధికి ఇతోదికంగా కృషి చేశారు . తన నిరాడంబర జీవిత విధానం ,పరోపకార బుద్ధి తదితర మహోన్నత గుణాల ద్వారా విద్యార్థులకు నరసాయమ్మ ఆదర్శంగా నిలిచారు. కాగా నరసాయమ్మ మృతి వార్త తెలియంగానే పలువురు ప్రముఖులు పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న నరసాయమ్మ స్వగృహానికి తరలివచ్చి నివాళులు అర్పించారు. భారతదేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. నరసాయమ్మ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## బత్తుల కృష్ణారావు 15వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజీవ్ గాంధీ హోల్సేల్ మార్కెట్ మాజీ గౌరవ అధ్యక్షులు



గా బత్తుల కృష్ణారావు మార్కెట్ కి ఎన్నో సేవలు అందించారని. వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ అన్నారు. బుధవారం కెనాల్ రోడ్ లోని రథం సెంటర్ వద్ద బత్తుల దుర్గారావు, బత్తుల తులసి లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హోల్సేల్ మార్కెట్ గౌరవ అధ్యక్షులు మరియు మరెన్నో పదవుల కు ఆయన ఎన్నో సేవలు అందించారని ఆయన భౌతికంగా మనకు దూరమై 15 సంవత్సరాలైనా ఆయన స్మరించుకుంటూ పేదలకు అన్నదానం చేయడం ఆయన సేవలకు నిదర్శనమని ఈ సందర్భంగా వారు తెలిపారు, కృష్ణారావు పేదల పట్ల అన్యోన్యంగా ఉండే వారిని అందువల్లే వారి కుమారులు వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ మధ్యలో కాకుండా పేదలకు పట్టెడు అన్నం



పెట్టాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు, కృష్ణారావుకు నివాళు లర్పించిన వారిలో , ఆవాల మారుతి, విశ్వనాధ్ రవి, ఎర్రం శెట్టి అంజిబాబు బొమ్మ మధు, కురాకుల నాగ, అయితే కృష్ణ కిషోర్, పోతిన వరప్రకాష్, అల్లు మురళి, కర్రీ గౌరీ, దుక్కవేణ, దేవర సురేష్ బాబు దొడ్ల రాజా ముదిలి ప్రసన్న, తదితరులు ఉన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి శక్తి పీఠంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తిక మాసము ఏకాదశి సందర్భంగా శ్రీ అంకమ్మ తల్లి శక్తిపీఠం మధురానగర్ లో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దానిలో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం సివిఆర్ లైన్స్ క్లబ్ ద్వారా గా జరిగింది. ఈ కార్యక్రమానికి నాగరాజు వారి కుటుంబం విరాళాలు అందించారు. ఈ పూజా కార్యక్రమాల్లో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరీస్ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ హనుమంతరావు, సెక్రెటరీ నాగరాజు, ట్రెజరీ రూపునాదు, రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ లైన్ అన్నాబత్తుల శరాబందిరావు, కమిటీ సభ్యులు గోవాడ సదాశివ , బంగారం శ్రీనివాసరావు, పింగళి వెంకట రమణ, లైన్ వెంకటేశ్వర్ . ఫాస్ట్ ప్రెసిడెంట్ రషీద్, శ్రీ అంకమ్మ తల్లి శక్తిపీఠం దేవస్థానం సభ్యులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించడానికి పారిశుద్ధ కార్మికుల సంఖ్యను పెంచాలి.

- 44 వ డివిజన్ మున్సిపల్ కార్మికుల కార్నర్ మీటింగ్లో సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెరుగుతున్న జనాభా నగర విస్తరణకు అనుగుణంగా నగరంలోని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని నగర సీపీఐ కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం విద్యాధరపురం 44వ డివిజన్ సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిపోయిన వారు, చనిపోయిన వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవటం లేదని, అలాగే జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను కూడా పెంచడం లేదని అన్నారు. దీనివలన ఉన్న కార్మికుల పైన పని భారం ఎక్కువగా ఉన్నదని, వారిపై అధికారుల ఒత్తిడి కూడా ఎక్కువగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తాము పలుమార్లు తీసుకుని వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకులు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి నవంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, గద్దె గంగయ్య చౌదరి, కంబాలదిన్నె మాజీ సర్పంచ్ గోళ్ళ కేశవులు నాయుడు, పాలపర్తి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు లో నిర్మితమై ఉన్నా నక్కలగండి ప్రాజెక్ట్ పామూరు మండలంలోని కొన్ని గ్రామాలు నెల్లూరు జిల్లా లో కొన్ని మండలాల ఆయకట్టు రైతులకు సాగునీరు, త్రాగునీరు అందిస్తున్న నక్కల గండి ప్రాజెక్టు కు నిధులు మంజూరు చేయించి, ప్రాజెక్టు తూములు, కాలువలు ఆధునీకరించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి దారపనేని చంద్రశేఖర్ తీసుకెళ్లారు. స్పందించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రాజెక్టు సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనలు తెప్పించి నిధులు తీసుకొస్తానని తెలిపారని దారపనేని పేర్కొన్నారు.

## శ్రీ దుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1,21,550 /లు అందజేత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై బుధవారం వజ్రాల వారి వీధి, తెనాలి కు చెందిన బొర్రా రవికుమార్ శ్రీ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం నిమిత్తం ఆలయ అధికారులను కలిసి రూ. 1,21,550/- లను విరాళంగా అందజేశారు.అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలి

## పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి







**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగం వలన ఏర్పడే దుష్ఫలితాల పట్ల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు అందరం సమిష్టి గా కృషి చేయాలని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. ఎం జె నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ 38 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బెంజ్ సర్కిల్ జ్యోతి కన్వెన్షన్ సెంటర్ లో మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి,కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భాగం అవ్వాల్సిన యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటుందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్, మాఫియాను పెంచి పోషించి యువత భవిష్యత్తును అంధకారం చేశారన్నారు. డ్రగ్స్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుందని డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. 38 సంవత్సరములుగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ ఎమ్ జె నాయుడు ని అభినందించారు. వైద్యులందరూ ధనార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని వ్యాధుల నియంత్రణకు చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కు పాదం మోపి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలకు, పౌర సమాజానికి అవగాహన,చైతన్యం కలిగించేలా మంచి కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. యువతలో రోజురోజుకీ మాదకద్రవ్యాల వినియోగం పెరగటం దురదృష్టకరమన్నారు. డ్రగ్స్ వల్ల ఏర్పడే దుష్ఫలితాలు పట్ల కార్యక్రమాలను రూపొందించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ జె నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎమ్ జె నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ మాధవి, డాక్టర్ వంశీ, సైకియాట్రిస్ట్ రాధిక రెడ్డి, సిద్ధార్థ మహిళ కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ దేవినేని అపర్ణ వివిధ కళాశాలల విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హాకర్లపై అధికారులు దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

## –వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు హెచ్చరిక





**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో హాకర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, వీఎంసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నగరంలోని చిరువ్యాపారులకు కష్టాలు మొందలయ్యాయని అభిప్రాయపడ్డారు. కక్షసాధింపులతో పలుచోట్ల దుకాణాలను బుల్డోజర్స్ తో కొట్టేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని.. అంతేగానీ బడుగు, బలహీన వర్గాల పొట్టకొట్టడం సమంజసం కాదన్నారు. విజయవాడ నగరం రాష్ట్రానికి నడిబొడ్డున ఇటు రాయలసీమకు, అటు ఉత్తరాంధ్రకు మధ్య కేంద్రంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కమర్షియల్ జంక్షన్ గా ఉండే బెజవాడకు ఉపాధి కోసం నిత్యం వేలాది మంది వస్తుంటారన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో ఎక్కడా హాకర్లు రోడ్ల ప్రక్కన వ్యాపారం చేసుకునే పరిస్థితి కనిపించడం లేదని మల్లాది విష్ణు దుయ్యబట్టారు. లెనిన్ సెంటర్, బీఆర్టీఎస్ రోడ్డు, బుడమేరు వంతెన వద్ద, కండ్రిక, ప్రకాష్ నగర్లలో దుకాణాలను చూస్తేనే ఈ విషయం అర్థమైపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలు.. పొట్టచేత పట్టుకుని వచ్చిన వారికి శరాఘాతంగా మారుతున్నాయని మల్లాది విష్ణు ఆరోపించారు. సీ ప్లేన్లో విజయవాడ నుంచి శ్రీశైలం వెళితే., గన్నవరం నుంచి విమానాలలో విశాఖ వెళితే పండుగలా సంబరాలు చేసుకునే ఈ ప్రభుత్వానికి.. పేదల ఆకలి కేకలు మాత్రం ఎందుకు పట్టవని ప్రశ్నించారు. ఆడంబరాలపై ఉన్న శ్రద్ధ.. పేదల సంక్షేమంపై ఎందుకు ఉండదని దుయ్యబట్టారు. వీలైతే ఆన్ లైన్ విధానం ద్వారా ఆధార్ అనుసంధానంతో హాకర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి కానీ కొత్త సమస్యలను సృష్టించకూడదని సూచించారు. తాము అధికారంలో ఉండగా చిరువ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తులపై ఆధారపడిన కుటుంబాలను జగనన్న తోడు పథకం ద్వారా ఆదుకున్నామని మల్లాది విష్ణు తెలిపారు. బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుని రూ. 10 వేలు వడ్డీ లేని రుణాలు అందజేసి వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపామన్నారు. కానీ ఈ ప్రభుత్వం కేంద్రంలో భాగస్వామ్యంగా ఉండి కూడా చిరువ్యాపారుల పొట్టకొడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలు, వీఎంసీ అధికారుల దౌర్జన్యంపై కౌన్సిల్ సమావేశంలో కచ్చితంగా నిలదీస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బందరు అడ్డాగా గంజాయి అమ్మకాలు?

■ గంజాయి మత్తులో విచక్షణ కోల్పోతున్న యువత ■ మత్తులో ఒకరిపై ఒకరు దాడులు





**మచిలీపట్నం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం పరిసర ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు. అతి చిన్న వయసులోనే గంజాయి వినియోగానికి అలవాటు పడి తమ భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చుకుంటున్నారు. గంజాయి మత్తులో యువత విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారనేది మనందరికీ తెలిసిన సత్యమే. ఇటీవల కాలంలో యువత గంజాయి వినియోగానికి పాల్పడుతూ కొట్లాట, అల్లరి ,నేర ప్రవృత్తి కలిగి చెడు మార్గంలో పయనిస్తున్నారు. దీనికి ముఖ్య కారణం గంజాయి సేవించడం ,మత్తు పదార్థాలకు బానిసలుగా మారడమే. బందరులో బలరాంపేట ,సుకర్ల బాద్ , ఆదర్శనగర్ , ఉలింగి పాలెం, పరాసుపేట, రాజుపేట మరికొన్ని ప్రాంతాలు గంజాయి అమ్మకాలకు ప్రధాన కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. నూతనంగా ఏర్పడిన కృష్ణా జిల్లాకు ప్రధాన కేంద్రమైన మచిలీపట్నం, గుడివాడ లోని భీమవరం రోడ్ లో ఉన్న కొన్ని ప్రాంతాల లోంచి గంజాయి సప్లై అవుతుందని తెలుసోంది. దీనిని తీసుకువచ్చే ముఠా బలరాంపేటకు, సుకర్లాబాదుకు, ఆదర్శనగర్, ఉలింగి పాలెం, గుమస్తాల కాలనీ, టెంపుల్ కాలనీ, కేంద్రీయ విద్యాలయం, బైపాస్ రోడ్డు మరి కొన్ని పేటలకు చెందిన వ్యక్తులు ప్రధాన పాత్రధారులుగా ఉన్నారంటూ విశ్వసనీయ సమాచారం. మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో గంజాయి అమ్మకాలు సాగించేవారు సుమారు 50 మందికి పైగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గుమస్తాల కాలనీ కేంద్రీయ విద్యాలయం, బైపాస్ రోడ్ సమీపంలో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. నగరంలో ఉన్న ఖాళీ ప్రదేశాలలో యువత ఆటలు ,క్రీడల పేరుతో సాయంత్రం చీకటి పడగానే ఖాళీ ప్రదేశాలలో గంజాయి సేవిస్తున్నారు. యువకులలో ఆదిత్య పోరుతో ఒకరినొకరు చాలెంజ్ విసురుతూ గంజాయి మత్తులో స్పృహ లేని పరిస్థితుల్లో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడుతున్నారు దీనికి ఉదాహరణ నిన్న చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మత్తులో కొంతమంది ఒకరిపై ఒకరు విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతూ కనిపించారు. అడ్డు వచ్చిన వారి పైన సైతం దాడులకు దిగుతున్నారు. గంజాయి సేవించిన వారిని చూసి నగరవాసులు భయాందోళన చెందుతున్నారు. గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతున్న వారు పోలీసులు వస్తున్నా బేఖాతరు చేస్తూ పోలీసులకే సవాల్ విసురుతున్నారు. 10వ డివిజన్ సుఖర్లబాదు కు చెందిన ఓ వ్యక్తి గంజాయి అమ్మకాలు చేస్తూ, గంజాయి సేవిస్తూ విచక్షణ కోల్పోయి ఆ ప్రాంతంలో అతను చేసే హంగామా స్థానికులకు తల నొప్పిగా మారింది. ఇతగాడు గంజాయి మత్తులో అటుగా వచ్చే వారిపై దాడులు చేయడంమే కాక మహిళల చేతిలో ఉన్న సెల్ ఫోను తీసుకొని మహిళలను ఇబ్బంది పెడుతున్నాడంటూ స్థానికులు వాపోతున్నారు. ఎదిరించిన వారిని నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి తాగి వేధిస్తున్నాడు అంటూ ధైర్యం చేసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే గతంలో మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఎదుట గంజాయి మత్తులో ఒంటి పై కిరోసిన్ పోసుకొని పోలీసులను సైతం బెదిరించిన సందర్భాలు లేకపోలేదు. బలరాంపేటలో కొంతమంది వ్యక్తులు రోడ్డు పక్కనే జనావాసాలలో గంజాయి సేవిస్తూ అర్ధరాత్రి సమయం హల్చల్ చేస్తున్నారు. ఇదే పేటలో స్థానిక వినాయకుడు గుడి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారు. మరికొందరుమత్తులో యువతులను వేధింపులకు గురి చేస్తున్నారని సదరు విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదని తమ గోడు వెళ్ళబుచుకుంటున్నారు. మెడికల్ కళాశాల ఆదర్శ్ నగర్ రాడార్ కేంద్రం ప్రాంతంలో యువకులు గంజాయి సేవించి హంగామా సృష్టించటంతో స్థానికులు కలవరం చెందుతున్నారు. ఇదేవిధంగా నగరం లో పలుచోట్ల అడపా దడపా గంజాయి మత్తులో కొన్ని సంఘటనలు జరుగుతూనే ఉంటాయనేది నగ్న సత్యం. గంజాయి అమ్మకాలు చేస్తూ పోలీసులకు దొరికిపోయిన వారి దగ్గర 100 గ్రాములు 150 గ్రాములు గంజాయి మాత్రమే ఉండటం వారిపై ఎటువంటి యాక్షన్ తీసుకుపోవటం గంజాయి బ్యాచ్ మరింతగా రెచ్చిపోతున్నారు.జిల్లా కలెక్టర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు గంజాయి సరఫరా అదుపులోకి తీసుకురావడానికి అనేక కార్యక్రమాలలో పదేపదే చెబుతున్నా గంజాయి పై నియంత్రణ జరగడం లేదు. దీనికి కారణం పలువురు సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారుకు తెలియకుండా జరగటం లేదని బహిరంగ రహస్యమైనని పలువురు వ్యక్తపరుస్తున్నారు. వాస్తవంగా చెప్పుకోవాలంటే మహా మహా నేరాలను కూడా పోలీసు అధికారులు అదుపు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయినా నగరంలో గంజాయి అమ్మకాలు నియంత్రించడంలో ఎందుకు విఫలమవుతున్నారో పోలీసు అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే గంజాయి విక్రయం, వినియోగం ఎటువంటి పరిస్థితులలో కూడా ఉపేక్షించకూడదని గంజాయి అమ్మకం, సేవించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా జె.ఎన్.టి.యు కాకినాడ చెస్ (మెన్ అండ్ ఉమెన్స్) పోటీలు ప్రారంభం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 13,(వార్తా ప్రభ ప్రతినిధి)**జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ సెంట్రల్ జోన్ చెస్ మెన్ మరియు ఉమెన్)ఇంటర్ కాలేజీఏట్ టోర్నమెంట్ కం సెలెక్షన్ ట్రైల్స్ బుధవారం విజయవాడలోనిపొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాల ప్రెసిడెంట్ చలవాది మల్లికార్జున రావు చేతుల మీదుగా ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా జె ఎన్ టి యు కాకినాడ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జి పిరాజు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల ఆటల పోటీలలో ముందుండాలని తద్వారా మంచి మంచిసమాజ









నిర్మాణానికి ఉపయోగపడాలని టోర్నమెంట్ కు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కళాశాల ప్రెసిడెంట్ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల లోముందుంటున్నారని తద్వారా అనేక మెడల్స్ ను గెలుచుకుంటున్నారని గుర్తుచేస్తూ ఈ సంవత్సరపుచెస్ టోర్నమెంట్ కం సెలక్షన్ ట్రైల్స్ ను యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ తమ కళాశాలలో నిర్వహించుటకుఅవకాశం కల్పించిందని తెలియజేశారు.కళాశాల సెక్రటరీ సి ఏ అమర సుధీర్ మాట్లాడుతూ కాకినాడ జోన్ పరిధిలోని వివిధ కళాశాలనుండి 350 విద్యార్థులకు పైగా ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారని తెలియజేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.జేఎన్టీయూ కాకినాడ తరపున అబ్జర్వర్ గా నిమ్రా మెడికల్ స్పోర్ట్స్ డైరెక్టర్ సత్తార్ ఖాన్ ,ఇంటర్నల్ అబ్జర్వర్ గా ఆర్కే ఇంజనీరింగ్ కాలేజ్ నుండి వి.వి మురళి నాథ్ , ఎకర్నల్ అబ్జర్వర్ గా బాపట్లచెస్ అసోసియేషన్ సెక్రటరీ టి నరేష్, చెస్ పోటీలలో విధులు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శరవణ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జోన్ పరిధిలోని కాలేజీలనుండి మెన్స్ అండ్ ఉమెన్స్ విభాగాలలో మొత్తం 30 బృందాలు పాల్గొన్నాయని, రెండు రోజులు జరిగే ఈపోటీలలో ఒక్కో బృందం సభ్యులు ఐదు రౌండ్లు పూర్తి చేయాలని వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లోవిజేతలుగా నిలుస్తారని, విజేతలుగా నిలిచిన వారికి డిసెంబర్ 4 నుండి 7 వరకు వెల్ టెక్ యూనివర్సిటీచెన్నైలో జరగబోయే టోర్నమెంట్లో పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ కాజా రాఘవయ్య , అకాడమిక్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపతంజలి శాస్త్రి , అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సురేష్ బాబు , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్డాక్టర్ ఎస్ మణికంఠ , పాల్గొనగా స్పోర్ట్స్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్, స్పోర్ట్స్ స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్, ఫిజికల్ డైరెక్టర్ విక్టర్ జాన్సన్ చెస్ పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

**కళ్యాణదుర్గం: నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి** కళ్యాణదుర్గం పట్టణంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో జడ్పీ హైస్కూల్ (బాలికల), సరస్వతి విద్యా మందిరం ఉపాధ్యాయుల చేతుల మీదుగా బుధవారం గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు , శ్రీమతి మంజుల, శ్రీమతి లీలావతి అధికారులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయం





గుండెను గుడిగా చేశాను
మమతల మంచం వేశాను
తల్లిదండ్రులకు ప్రేమగా
స్వాగత గీతిక వ్రాశాను
వారి త్యాగమే చూశాను
సేవల పల్లకీనెక్కాను
కనిపించే ఇలవేల్పులని
గట్టిగా మదిని నమ్మాను
జోలపాటనే విన్నాను
ఒడి ఉయ్యాలో ఊగాను
నాన్న భుజాలపై స్వారీ
చేసి సంతసం పొందాను
ఇల్లే కోవెలని ఎరిగాను
కన్న ప్రేమ గుర్తించాను
అమ్మానాన్నల మాటలే
ప్రగతి బాటలని తలచాను
తల్లిదండ్రుల గద్దింపులు
ఉజ్వల భవితకవి త్రోవలు
అర్థం గనుక చేసుకుంటే
తెలియును కన్నోళ్ల విలువలు

**–గద్వాల సోమన్న**
9966414580

# శ్రీ మురుగన్ ఫ్లెక్స్ ప్రింటింగ్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్ కొత్తపేటలోని శ్రీ మురుగన్ ఫ్లెక్స్ ప్రింటింగ్స్ ను బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి ) ప్రారంభించారు. ఫ్లెక్సీ షాప్ యజమానులు గూడేల శ్రీనివాసరావు, తమ్మిన మేఘనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ,పైలా సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ హామీల అమలకై ...ఇళ్ల స్థలాల సాధనకై వ్యక్తిగత అర్జీలతో...

# ఈ నెల 27న కలెక్టర్ కార్యాలయానికి రండి

■ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇల్లు లేని పేదవారికి నగరాలు, పట్నాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల , ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించి హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దాసరి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో పేదలకు నగరాల్లో సెంటు స్థలం, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు, ఈ మొత్తం ఏమాత్రం నిర్మాణానికి సరిపోక ఇంటి నిర్మాణం పూర్తి చేయలేకపోయారు అర్జీదారులు, సిపిఐ ప్రభుత్వ సమయంలోనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేసిందన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు నగరాల్లో రెండు సెంట్లు స్థలం గ్రామాల్లో మూడు సెంట్లు తో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని ప్రకటించడం సానుకూలమైన ప్రకటన . కూటమి ప్రభుత్వం ఆచరణలో స్థలాల కేటాయింపులు చేసి నేడు పెరిగిన సిమెంటు, ఇటుక, ఇనుము, కంకరు, తదితర సామాగ్రి ధరల దృష్టిలో ఉంచుకొని నిర్మాణ వ్యయాన్ని 5 లక్షలకు రూ/ పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు .ఇళ్ల స్థలాలు లేని వారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో 27వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చి వ్యక్తిగత అర్జీల సమర్పణ చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య పాల్గొన్నారు.

# టెలిఫోన్ కాలనీలో రోడ్డు క్రాసింగ్ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ రామయ్య



**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి , పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుండి టెలిఫోన్ కాలనీలో లోతట్టు ప్రాంత కల్వర్టు నిర్మాణానికి సుమారు 7 లక్షల రూపాయలు తో నిర్మాణానికి బుధవారం స్థానిక మాజీ కార్పొరేటర్ రామయ్య శంకుస్థాపన చేశారు. గతంలో వరదల వల్ల కల్వర్టు దెబ్బతిన్నాయి. ఇవన్నీ కూడా స్థానిక ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి తీసుకెళ్లాం, ఇంకా అనేక ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కూడా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మాజీ కార్పొరేటర్ రామయ్య తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏఈ భాష, కాంట్రాక్టర్ సిద్ధిక్, స్థానిక టిడిపి నాయకులు బూత్ ఇంచార్జి విత్తం శివకుమార్, డాక్టర్ భాస్కరరావు, కల్లూరి మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలుపోటీలు



**రెడ్డిగూడెం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):**బాలల దినోత్సవం సందర్భంగా రంగాపురం ఎంపీపీ పాఠశాలలోని పిల్లలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.మరియు విద్యార్థులందరికీ నోటుపుస్తకాలు, పెన్నులు బిస్కెట్లు, ఇవ్వడం జరిగింది.కార్యక్రమం అనంతరం దళితవాడలోని అంగన్వాడీ కేంద్రం పిల్లలకు పలకలు,బిస్కెట్ లు పంపిణి చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు, నాయకులు సుందరరామిరెడ్డి, రమేష్ బాబు, రమేష్, మణికంత, క్రాంతిబాబు,గంగాధర్, సురేష్, ముత్తారావు, నాగరాజు, అశోక్,సుభాని, మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు .

# బస్తి దావఖానలో మందులు లేక ప్రజల అవస్థలు....?



**కూకట్ పల్లి,నవంబర్13 (వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ పరిధిలో రెండు నెలలుగా బస్తి దావకానలో పరిస్థితి దారుణంగా ఉంది. హనుమాన్ నగర్ మరియు ఆస్బెస్టాస్ కాలనీ దగ్గర ఉన్న బస్తీ హాస్పిటల్ లో మందుల కొరత బాగా ఉంది మరి హాస్పిటల్ లో డాక్టర్ కూడా సరిగా టైం ఉండటం లేదు కావున జిల్లా వైద్యాధికారులకు స్పందించి రోగులకు సరిపడా మందులు సప్లై చేసి అదే విధంగా బస్తీలో మందులు అందుబాటు ఉంచటం మరియు డాక్టర్ ఉండడం ప్రధాన సమస్యగా తయారయింది కావున ఈ యొక్క హనుమాన్ నగర్ పరిధిలో రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ఈ యొక్క సమస్యను పరిష్కరించలని పేర్కొన్న వెంకటయ్య. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వెన్న చర్ల వెంకటయ్య మాట్లాడుతూ సంబంధించిన వైద్యాధికారులకు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కుంభం దంపతులు



**వలిగొండ:నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కిరణ్ జ్యోతి దంపతులకు దేవాలయ కార్యనిర్వాణాధికారి సల్వాది మోహన్ బాబు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దంపతులకు పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే దంపతులు తలంబ్రాలు పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు. స్వామి వారి కళ్యాణం భక్త జనుల మధ్య అంగరంగ వైభవంగా ఆలయ అర్చక స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని మత్స్యవతారం రూపంతో ఉన్న చేపలు గుండంలో తిరిగాడుతూ ఉంటాయని ఆ చేపలకు స్వామివారి నామాలతో కూడి ఉండడంవల్ల ఈ దేవాలయానికి మత్స్యాద్రి అని పేరుతో పిలువబడుతుంది. మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి అధిక నిధులు తీసుకొచ్చి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి సల్వాద్రి మోహన్ బాబు దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు, ధర్మకర్తలు కొణితాల కరుణాకర్,ఆరూరి వెంకటేశం,రేఖల ప్రభాకర్ గౌడ్,మైళ్ళ అంజయ్య, బండి రవికుమార్,గుండు జగన్మోహన్ రెడ్డి,అంబాల ఊశయ్య, ఈతాప రాములు,జక్కుల కేతమ్మ, మైసోళ్ళ వెంకటేశం,కొమిరె బాలేశ్వర్,కందుల శీను,గజ్జెల అమరేందర్ మండల నాయకులు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ■ చిన్నపిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక విభాగం



**మచిలీపట్నం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్ లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ లో జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలిసి దుస్తులు మార్చుకొను గదులు, రేఖా చిత్రపటంలో వివిధ విభాగాల ప్రదేశాలను తదితర కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అక్కడే జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్కు ఒకరోజు ముందుగానే పెద్ద ఎత్తున భక్తులు, పర్యాటకులు వస్తారని వారికి కావలసిన ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి వేడివేడి పాలు పంపిణీ చేయడంతో పాటు వారు తప్పిపోకుండా చేతికి టాకింగ్ వేయాలన్నారు. అలాగే వివిధ దేవస్థానాల నుండి కావలసినంత ప్రసాదాలు తెప్పించాలని, ప్రసాదాలు, మంచినీరు పంపిణీ చేయుటకు విడివిడిగా విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ కూడా ప్రజలు తొక్కిసలాట జరగకుండా రహదారికి దూరంగా, రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆయా విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాల వద్ద చెత్త కుండీలు ఏర్పాటు చేసి నిండిన వెంటనే ఎప్పటికప్పుడు కుండీలను మార్చి చెత్తను దూర ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు.పారిశుధ్య సిబ్బందిని, కార్మికులను నియమించుకొని నిరంతరం బీచ్ లో ఎక్కడ చెత్తాచెదారాలు లేకుండా శుభ్రంగా ఉంచేలా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏమి విభాగాలు ఉన్నాయో వివరించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెత్తను చెత్తకుండీలలో వేసే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సముద్ర స్నానాలు చేస్తున్నవారు ఎక్కువమంది ఉండే పక్షంలో కొత్తగా వచ్చే వారిని ఏదైనా ఒక ప్రదేశంలో నిలుపుదల చేసి సముద్రం దగ్గర తొక్కిసులాట జరగకుండా రద్దీ తగ్గిన తర్వాత వారిని పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. సముద్రంలో లో టైడ్, హై టైడ్ ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎర్రటి జెండాలతో గుంజలు నాటి తాళ్లతో కట్టి పక్కాగా. బారికేడింగ్ చేయాలని, వాటిని దాటి ప్రజలు ఎవరు సముద్రం లోపలికి పోకుండా పోలీసులు, గజఈతగాళ్లు అందరూ ఒకచోట కాకుండా కొద్దికొద్ది దూరంలో ఉంటూ పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అక్కడికి పోలీసులు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. లైఫ్ జాకెట్లు, లైవ్ బాయిలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలను అనుమతించిన ప్రదేశం వరకు తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వాటిని దాటిపోకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలన్నారు ఒక పోలీస్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి డ్రోన్ ద్వారా దృశ్యాలు చిత్రీకరిస్తూ ఫాల్కన్ వాహనానికి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు రద్దీ ప్రాంతాలను గుర్తించి అక్కడ రద్దీ లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, హైమాస్ విద్యుత్ దీపాలు, జనరేటర్లతో పాటు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్తీక పౌర్ణమి ఉత్సవాలు పూర్తయ్యే వరకు ఎవరికీ ఎలాంటి సెలవులు ఇవ్వరాదని స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ గైడ్స్ వంటి స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలను తీసుకోవాలన్నారు. రహదారిలో ఏమైనా వాహనాలు ఇరుక్కునిపోయి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితిలో అవాంతరాలు లేకుండా దాన్ని తొలగించేందుకు క్రేన్లు సిద్ధంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి బీచ్ కు వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఏమైనా ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఎదురైతే మందులు అందజేసి చికిత్స చేయాలన్నారు. వాహనాలను అన్నింటిని పార్కింగ్ ప్రదేశంలో నిలుపుదల చేసి అక్కడి నుండి ప్రజలు కాలినడకన బీచ్కు చేరుకునేలా చూడాలన్నారు పోలీసు అవుట్ పోస్టు వద్ద అధికారుల వాహనాలు నిలుపుకొనుటకు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ఇతరత్రా విధులు నిర్వహించే ఉద్యోగులకు వేరుగా ఆహారం అందించే ఏర్పాటు చూడాలన్నారు విధులు నిర్వహించే వారికి, వాహనాలకు పాసులు జారీ చేయాలన్నారు. బీచ్ కు వచ్చే రహదారి మార్గంలో ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంప చెట్లు కొంతవరకు తొలగించారని ఇంకా పూర్తి స్థాయిలో అంతా తొలగించి చదును చేయాలన్నారు కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున 4 గంటలకే హారతి ఇచ్చే కార్యక్రమానికి తొక్కిసలాట జరగకుండా ఏర్పాట్లు కూడ పక్కాగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల అవసరాలను బట్టి బీచ్ కు వెళ్లేందుకు ఈనెల 14 నుండి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని 15వ తేదీన ఉదయం 3 గంటల నుండి ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారుఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, డిపిఓ జే అరుణ, డిపిటీవో వాణిశ్రీ, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, దేవాదాయ శాఖ ఏసి సాంబశివరావు, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్,పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణరావు, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ,డిఎస్పి అబ్దుల్ సుభాని,అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, ఎంవిఐ శ్రీనివాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా పాండురంగ స్వామి రథోత్సవం

## స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం విఠల్ పాండురంగ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అయిన ద్వాదశి సందర్భంగా పాండురంగ స్వామి రథోత్సవం నగర వీధుల్లో వైభవంగా సాగింది. అడుగడుగున భక్తులు బ్రహ్మరథం పట్టారు. డప్పు వాయిద్యాలు, కోలాటం, నృత్య కళాకారుల విన్యాసాలు బందరు స్వామివారి భక్తులను అలరించాయి. భక్తులకు ఊరేగింపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.పాండురంగ స్వామి ఊరేగింపులో స్థానిక భక్తులతో పాటు ఇతర జిల్లా భక్తులు, విదేశీ భక్తులు కూడా పాల్గొన్నారు. చిలకలపూడి పాండురంగ స్వామి ఆలయం దగ్గర నుంచి మొదలైన రథోత్సవం పరాసుపేట ,రామనాయుడుపేట, ఫోర్ట్ రోడ్డు, కోనేరు సెంటర్ మీదుగా బస్ స్టాండ్ సెంటర్,జిల్లా కోర్టు సెంటర్ ,జిల్లా పరిషత్ సెంటర్ మీదుగా ఆలయం చేరుకుంది. పాండురంగ స్వామికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు చేస్తారు. అత్యంత వైభవంగా జరిగే రథోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తమ కోర్కెలు నెరవేరుతాయి అని నమ్మకం.



# రాజీవ్ గృహకల్పలో అధికారులతో కలిసి కార్పొరేటర్ "రాగం" పాదయాత్ర



**శేరిలింగంపల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు చేపట్టిన లింకు రోడ్డు పనులను మరియు రాజీవ్ గృహ కల్ప లోని పలు సీసీ రోడ్డు పనులను ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..పాపిరెడ్డి కాలనీ,రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు. దాదాపుగా రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల్లో పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తిలు,కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ శ్రీకళ,వార్డ్ మెంబర్ రాంబాబు,కొయ్యడ లక్ష్మణ్ యాదవ్,వెంకటేశ్వర్లు,లింగ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,సుధారాణి, కుమారి,శశికళ,పద్మిని,కీర్తి, పుష్ప,విశాల్,తిరుపతి రావు, శ్రీను,రెబెక,సునీత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపులో ఆలస్యంపై అసంతృప్తి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):–** అభివృద్ధి పనులు పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఓ సమావేశానికి విచ్చేసిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు ఈ విషయమై ఎంపీడీవోను గట్టిగా ప్రశ్నించారు. సభ్యులకు తెలియకుండానే నిధులు డ్రా చేస్తున్నారు కానీ బిల్లులు మాత్రం చెల్లించడం లేదన్నారు. దీనిపై ఎంపీడీవో సునీత శర్మ మాట్లాడుతూ ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తనకు బిల్లులు చెల్లించే అధికారం రాలేదని, వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. దీంతో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు శాంతించారు.

# ఆటో స్టాండ్ సిబ్బందికి సూచనలు జారి చేసిన ఏసీపి శ్రీనివాస్ రావు.



**కూకట్ పల్లి,నవంబర్13(వార్తా ప్రభ):**కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం నాడు, కూకట్ పల్లి,కెపి. హెచ్.బి ఎస్ హెచ్ వో లు తమ సిబ్బందితో కలిసి హౌసింగ్ బోర్డ్, కూకట్ పల్లి ఆటో స్టాండ్లను సందర్శించారు. ఆటో డ్రైవర్లకు అవసరమైన నిబంధనలను అనుసరించాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలను అనుసరించి పలు సూచనలను చేశారు. ఆటో స్టాండ్ ల నుండి నడుస్తున్న మొత్తం ఆటోల జాబితాను సేకరిస్తామని అన్నారు. అడ్డగుట్ట ఆటో స్టాండ్, జేఎన్టీయూ ఆటో స్టాండ్, కూకట్ పల్లి బస్ స్టాప్, కెపి హెచ్ బి బస్ స్టాప్, మూసాపేట్ తదితర ఆటో స్టాండ్ ల వద్ద ఆటోలు నడుపుతున్న ఓనర్లు, ఆటో డ్రైవర్ల పూర్తి వివరాలతో పాటు ఆటో ల రిజిస్ట్రేషన్ నంబర్లను కూడా సేకరిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్లందరూ నిబంధనలను ఉల్లంఘించరాదని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బాధ్యతగా మెలగాలని సూచించడం జరిగింది.

# కాకినాడ అభివృద్ధిలో ఎస్ఆర్ఎంటి చౌదరిది ఎనలేని పాత్ర



**కాకినాడ నవంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ అభివృద్ధిలో ఎస్ఆర్ఎంటి సంస్థ, దాని అధినేత కెవిఆర్ చౌదరిదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు పేర్కొన్నారు. కెవిఆర్ చౌదరి 23వ వర్ధంతి సందర్భంగా రమణయ్యపేటలో ఉన్న అన్న క్యాంటీన్లో పేదలకు అన్నవితరణ కార్యక్రమాన్ని దాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ సంస్థలు స్థాపించి కెవిఆర్ చౌదరి సుమారు 20వేల మందికి ఉద్యోగ,ఉపాధి కల్పించారన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఫ్యాక్టరీలు దాని అనుబంధ సంస్థలను స్థాపించి అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని దాసు కొనియాడారు. అతను ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను దూరమైన నేటికీ ఆయన మన మధ్యనే ఉన్నారని దాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్,జంక్షన్ బాబ్జి,అయ్యా రావు, కొమర్తి కోటేశ్వరరావు, కొప్పోలు సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లు ఆ పదవికి రాజీనామా చేసిమాట్లాడండి

## ■ విజయవాడ పశ్చిమ వైకాపా కార్పొరేటర్లు సవాల్

**విజయవాడ పశ్చిమ నవంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రాహ్మణ వీధిలో పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం పశ్చిమ నియోజకవర్గ వైకాపా కార్పొరేటర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ,పడిగిపాటి చైతన్య రెడ్డి,ఎండి ఇర్ఫాన్, శీరంశెట్టి పూర్ణ,పార్టీ మైనారిటీ నాయకులు హయత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపశ్చిమ నియోజకవర్గం అంటే మొట్ట మొదటిగా గుర్తుకు వచ్చే వ్యక్తి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి అభివృద్ధికి బాటలు వేసింది కూడా ఆయనేనన్నారు.నియోజకవర్గం దాదాపుగా 65 శాతం కొండ ప్రాంతంఈ కొండ ప్రాంతంలో మెట్ల మార్గాలు కాలువలు రిటైనింగ్ వాల్స్ వాటర్ ట్యాంక్ లు నిర్మాణం తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేయించిన వ్యక్తి వెలంపల్లి అని గుర్తు చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా అనేక వందల మీటర్ల రోడ్లు వందల మీటర్ల సిసి బిటి రోడ్లను వేయించిన వ్యక్తి వెలంపల్లిని అటువంటి అభివృద్ధి రూపకర్త అయిన వెలంపల్లి పై బురద జల్లడం సబబు కాదన్నారు.సుజనా చౌదరి 5 నెలల పరిపాలన వెలంపల్లి శ్రీనివాస్ మొదటి 5 నెలల పరిపాలన పై బహిరంగ చర్చకు వైసిపి కార్పొరేటర్లగా మేము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.వెలంపల్లి హయాంలో మీ మీ డివిజన్ లో ఏమాత్రం అభివృద్ధి జరిగిందో డివిజన్ ప్రజానీకం అందరికి తెలుసు వాటి లెక్కలు ఎంత మొత్తదులో ఖర్చు చేసారో అవ్వన్నీ కార్పొరేషన్ కార్యాలయంలో లెక్కలు ఉంటాయి తేల్చుకుందాం రండి అని సవాల్ విసిరారు.వెలంపల్లి నాయకత్వంలో డివిజన్ అభివృద్ధికి ఎన్ని పనులు చేయించుకున్నారో బహిరంగపరచండన్నారు. స్టేడియం నిర్మాణాన్ని ఆడ్డుకున్నది నాటి మీ కూటమి నాయకులూ కాదా? వెలంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీ మీ డివిజన్ లలో ఎంత మందికి విరాళాలు ఇప్పించారో మీ నోటితోనే మిరే నిజం చెప్పండని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.మీ డివిజన్ లలో వేసిన రోడ్లు వెలంపల్లి హయాంలో వేసినవి కాదా బహిరంగపరచాలని కోరుతున్నామని వారు అన్నారు.సుజనా చౌదరి వారాల అబ్బాయి లాగా వారానికి ఒక్కసారి వస్తున్నాడని,అదికూడా కూటమి నాయకులే ప్రచారం చేస్తున్నారన్నారు.నిజంగా ఈ అయిదు నెలల కాలంలో సుజనా చౌదరి చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగ పరచాలన్నారు.53వ డివిజన్ కి వేస్ట్ వ్యక్తి అద్దురి శ్రీరామ్ అన్ని డివిజన్ ప్రజలు మూడు సార్లు తేట తెల్లం చేసారని ఎద్దేవా చేశారు. అటువంటి వేస్ట్ వ్యక్తి మాటలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.భారతీయ జనతా పార్టీ లో ఉండి పుష్కరాల సమయంలో చంద్రబాబు దేవాలయాలను కూల్చేస్తే మొద్దు నిద్రపోయిన వ్యక్తి శ్రీరామ్ కాదా?ఇటువంటి శ్రీరామ్ కూడా రాష్ట్రం లో ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసిన ధార్మికవేత్త వెలంపల్లి పై బురద జల్లడం ఎంత వరకు సబబని దుయ్యబట్టారు.ఇప్పటికైనా వైసిపి నుంచి వీడి వెళ్లిన కార్పొరేటర్లు వాస్తవాలు మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం....ఎవరివల్ల తమ తమ డివిజన్లు అభివృద్ధి జరిగాయో గుండె మీద చేయి వేసి చెప్పాలన్నారు.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటె గనక వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాతో వెలంపల్లి శ్రీనన్న కృషితో గెలిచిన మీరు మీ కార్పొరేటర్ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండన్నారు.మా అందరి మాట ఒక్కటే నియోజకవర్గ అభివృద్ధి అంటే వెలంపల్లి వెలంపల్లి వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగాయని వారంతా ముక్తకంఠంతో తమ నాయకులు వెలంపల్లి శ్రీనివాసరావు ని సమర్ధించారు.



# జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ విద్యార్థి ఎంపిక



నందిగామ, నవంబర్ 13 (వార్తాప్రభ) : జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు నందిగామలోని కాకతీయ సిబిఎస్ఇ విద్యార్థి ఎంపికయ్యారు.ఈనెల 5, 6 తేదిలలో అండర్ 14,15,19 , 68వ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు పలనాడు జిల్లాలోని నరసరావుపేటలో నిర్వహించారు.అండర్ 14 విభాగమున ఎస్ కీర్తన్ కాకతీయ విద్యార్థి మూడు బంగారు పతకాలు గెలుపొందటం జరిగింది.ఈనెల 23 నుండి 30 వరకు గుజరాత్లో రాజ్కోట్ లోని జరిగే జాతీయ స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, కాకతీయ డైరెక్టర్ కాపా కార్తికేయ , సుష్మా , ప్రిన్సిపల్ సత్యమూర్తి ఉపాధ్యాయులు, స్విమ్మింగ్ కోచ్ గోపీచంద్ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో కూడా నందిగామ పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు .

# నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా

● సచివాలయ మహిళా ఉద్యోగినులకు స్పష్టమైన జాబు క్యాలెండర్ను విడుదల చేయండి ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ,నవంబర్ 13 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ శాసనసభ విప్ గా తనను నియమించినందుకు శాసన సభాధిపతి గౌరవ అధ్యక్షులు చింతకాయల అయ్యన్నపాత్రుడు కి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సౌమ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు. బుధవారం శాసనసభ సమావేశాల్లో రెండో రోజు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రసంగిస్తూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.నా అక్క చెల్లెమ్మలు అంటూ గత ఐదేళ్లు వారిని వైయస్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులుగా ప్రస్తుతం మనం పిలుచుకునే మహిళా పోలీసులకు ఒక్క శాఖ కేటాయించకుండా ఆరు శాఖలు కేటాయించారని, స్పష్టమైన జాబు క్యాలెండర్ లేకుండా చేయడం విచారకరమని అన్నారు. వీరి బాధ్యతలు గ్రామ వార్డు సచివాలయాల సమస్యలు పరిష్కరించడం బాల్యవివాహాలు అరికట్టడం అంగన్వాడి భోజన నిర్వహణ క్వాలిటీని కూడా చెక్ చేయాలి.వారి బాధలను సాటి మహిళగా అర్థం చేసుకొని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది నిర్దిష్టమైన జాబు చార్ట్ వారికి కేటాయించాలి. అంతేకాకుండా వారిని మహిళా విభాగానికి పరిమితి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పెడన- లక్ష్మీపురం ఎన్ హెచ్ 216 హెచ్ నాలుగు లైన్ల విస్తరణ ఉరుకులు



విస్సన్నపేట,నవంబర్ 13 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో పెడన నుండి లక్ష్మీపురం వరకు నాలుగు లైన్ల రహదారి ఎన్ హెచ్ 216 హెచ్ సంబంధించి ఆరు గ్రామాలలో ప్రభుత్వం రైతుల వద్ద నుండి189.59 ఎకరాల భూమిని తీసుకో నున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.కొండ పర్వ 11,50,000, విస్సన్నపేట 15 లక్షల 75 వేల రూపాయలు, చంద్రుపట్ల ఆరు లక్షల అరవై వేల రూపాయలు, తెల్లదేవ రపల్లి ఆరు లక్షల 6 వేల రూపాయలు, పుట్రేల తొమ్మిది లక్షల 60 వేల రూపాయలు వేమిరెడ్డిపల్లి 6,60,000 రేట్లతో ప్రభుత్వం నుండి భూమి యజమానులకు జమ చేసే అవకాశం ఉంటుందని రైతులనుకుంటున్నారు.

# కులమే బలం.. ఐకమత్యమే మహాబలం : భేరి



భువనగిరి,నవంబర్ 13 (వార్తాప్రభ) : యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మొట్టమొదటిసారిగా శ్రీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ కార్యక్రమం పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామచందర్ యాదవ్ వేల్పుల యాద మల్లయ్య యాదవ్ పిలుపు మేరకు మరియు శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కులమే బలం అని అన్నారు ఐక్యమత్యమే మహాబలమని ప్రభుత్వం అధికారికంగా సదర్ కార్యక్రమా న్ని ప్రకటించడం యాదవుల పండుగ ఉమ్మడి పది జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యాదవులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు విద్యా వైద్యం ఆరోగ్యం రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర ఉండాలని అన్నారు ప్రభుత్వాల నుంచి వచ్చే ఫలాలని అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని అన్నారు కార్యక్రమంలో అందెల కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, మహేందర్ యాదవ్, మైపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, వంశీ యాదవ్, రాఘవేందర్ యాదవ్, రమేష్ యాదవ్, అశోక్ యాదవ్, రాజమల్లు యాదవ్, వేదాన్ష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం కావాలి

● బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వాతి యాదవ్



ఏలూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) : బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయవలసి ఉందని ఏలూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు సాయిల స్వాతి యాదవ్ అన్నారు. ఆమె జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన నేపథ్యంలో బుధవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు. ఇకపై బీసీలు అన్ని విషయాలలో కూడా ఐక్యమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఓ బి సి సర్టిఫికెట్ల జారీ విషయంలో ప్రభుత్వం క్రీమీలేయర్ ను తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. రానున్న శీతాకాల సమావేశాలలో చట్టసభలలో బీసీలకు 50 శాతం అవకాశం ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.జనాభా నిష్పత్తి ప్రకారమే రాజకీయ పదవులను కేటాయించాలని ఆమె కోరారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీలంతా ఐకమత్యంగా పోరాటాలు చేయవలసి ఉందన్నారు. కుల జనాభా గణన తప్పనిసరిగా చేయవలసి ఉందని పేర్కొన్నారు.రాజ్యాధికారం కోసం అన్ని రకాల బీసీ సామాజిక వర్గాలలో మార్పు రావలసి ఉందన్నారు. తనకు ఈ పదవి కేటాయించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు కు స్వాతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# పొలం తగాద కేసులో ఇరు వర్గాలకు శిక్ష ఖరారు

రెడ్డిగూడెం/జి.కొండూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) : కొట్లాట కేసులో ఇరు వర్గాల వారికి శిక్ష ఖరారు అయిన ట్లు మైలవరం సిఐ చంద్రశేఖర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం, కునపరాజుపర్వ గ్రామంలోని వరి పొలం తగాదా కేసులో ఇరు వర్గాల వారు గొడవపడి కొట్టుకొనగా రెడ్డిగూడెం మండలం పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాల పై రెండు కేసులు 1)Cr.No.80/2017 U/s 447, 323 IPC, 2)Cr.No.81/2017 U/s 447, 324 r/w 34 IPC% ప్రకారం అప్పటి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సి హెచ్. సతీష్ కుమార్ ది.06-08-2017 వ తేదీన కేసులు నమోదు చేయడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీ షనరేట్ సీపి ఆదేశాలతో, మైలవరం ఏ సి పి, మైలవరం సి ఐ అధ్వర్యంలో ప్రస్తుతం రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.మోహన్ రావు సదరు రెండు కేసులో సాక్షులను క్రమ తప్పకుండ మైలవరం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాసు కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాసు కోర్ట్ జడ్జి యమ్.శైలజ సాక్షులను విచారించిన అనంతరం మొదటి కేసులో ముద్దాయి కర్నాటి శ్రీనివాస చక్రవర్తి విస్సన్నపేట అను అతనికి రూ.1000 లు మరియు రెండవ కేసులో ముద్దాయిలు అయిన జి.కొండూరు మండలం హెచ్. ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పాటిబండ్ల శివరామకృష్ణ,మరియు అతని తల్లి అయిన పాటిబండ్ల రాణి అలాగే జి.కొండూరు మండలం హెచ్. ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పార వెంకటేశ్వరరావు అను ముగ్గురికి రూ.30,000 లను చెల్లించాల్సిందిగా నవంబర్ 13, 2024 తేదీన శిక్ష ను ఖరారు చేసి తీర్పు ఇవ్వడం జరిగిందని సిఐ తెలియజేశారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఐ.ఎన్.టి.యు.సి

● జే.వి.ఆర్ సి.హెచ్.పి గేట్ మీటింగ్ లో మాట్లాడుతున్న త్యాగరాజన్ , రజాక్...

● పలు సమస్యలపై యాజమాన్యానికి వినతిపత్రం





సత్తుపల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ) : సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. నాయకులు త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33 % ఇప్పించడం జరిగిందని , అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మాట్లాడారు. ముఖ్యంగా ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సైలో బంకర్ లో లిఫ్ట్ , క్యాంటీన్ ఆధునికరణ , డస్ట్ అలవెన్స్ , స్పెషల్ ఇన్సెంటివ్ , ఓపెన్ స్టేజి ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన్నే పోరాడుతుందని తెలియజేశారు.అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు , రిషి కుమార్ , పిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నవీన్ , రమేష్ , చంద్రశేఖర్ , ఆడపు రవి , రవీందర్ , కోరి మోహన్లాల్ , జాను , సందీప్ , నాగయ్య , ఎర్రబల్లి ఈశ్వర్ , బొంతు శ్రీనివాస్ , షరీన్ , దామోదర్ , చంద్రగిరి మోహన్ , అశోక్ , భవాని శంకర్ , చలపతి , లక్ష్మణరావు , కృష్ణ , కళ్యాణ్ , శ్రీహరి , ఉపేందర్ , చార్లెస్ , అశోక్ , జనగం శ్రీనివాస్ , శ్రీనివాస్ , ప్రకాష్ , అర్జున్ , కళ్యాణ్ , లక్ష్మణ్ సింగ్ , శ్రీనివాస్ , కుమార్ , జగన్నాధ రావు , నాగేందర్ , నగేష్ , ఇతర ముఖ్య నాయకులు , మరియు డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు దాసరి రాహుల్ ప్రదీప్ గురు స్వామి ఆధ్వర్యంలో..

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

● అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన శుభోదయ కాలనీ



కూకట్ పల్లి,నవంబర్ 13 (వార్తాప్రభ) : శ్రీ ప్రసన్న నిలయం శుభోదయ కాలనీ లో ఉదయం 10 గంటలకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నాలుగో ఫ్లోర్లో ఘనంగా జరిగింది. ఆంధ్రప్రభ దినపత్రిక కూకట్ పల్లి ఇన్చార్జ్ దాసరి రాహుల్ ప్రదీప్ గురు స్వామి ఏడవ సారి మాల ధారణ , ఏడవ పడి సందర్భంగా కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని సభాపతి పవన్ కుమార్ శర్మ పూజారి కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం ఆర్ కె రాజు ఆధ్వర్యంలో జరగగా, సన్నిదాన స్వాములు తెల్ల హరికృష్ణ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి, ధనుంజయ్ చారి గురు స్వాములు అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస రావు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల రాజేంద్ర పటేల్, ఆంధ్రప్రభ దినపత్రిక రీజియన్ మేనేజర్ పసునూరి రమేష్, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, స్వాములు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా,భజన కార్యక్రమాన్ని వీక్షించి,అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

# వరద బాధితుల సహాయార్థం ఒఎన్జీసీ రూ.15 లక్షల విరాళం





కాకినాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) : ఇటీవల సంభవించిన వరదల కారణంగా ప్రాణనష్టం,ఆస్తి నష్టం జరిగిన బాధితుల సహాయార్థం రూ.15 లక్షల విరాళాన్ని ఓఎన్జీసీ వారు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రకటించారు. సదరు విరాళాన్ని ఓఎన్జీసీ,ఇఎవ కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుపమ్ సక్సేన,సీనియర్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ అన్వర్ షాదాబ్, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామా రావుతో కలిసి కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కి అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సామజిక బాధ్యతతో వరద బాధితుల సహాయార్థం విరాళాన్ని అందించడానికి రెడ్ క్రాస్ వంటి సంస్థతో కలిసి ముందుకు వచ్చినందుకు ఓఎన్జీసీ అధికారులకు,రెడ్ క్రాస్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియచేసారు.

# మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే విద్యార్థులకు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాస తరగతులు





హనుమాన్ జంక్షన్,నవంబర్ 13 (వార్తాప్రభ) : మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు జ్యోతి గర్ల్స్ హై స్కూల్ మరియు జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసము కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించి రెండు పాఠశాలలో గత సంవత్సరం 6 7 8 9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన వారికి 1000,500 చొప్పున నగదు బహుమతులు జ్ఞాపికలు ప్రశంసా పత్రములు మొత్తం 16 మందికి 18000 విలువగల వి అందించుట జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయరామచంద్రరావు, కార్యదర్శి గణేష్, డైరెక్టర్ రామచంద్ర రావు, డైరెక్టర్ రాజేశ్వరరావు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సహనశీల రాజకీయాలకు కృషిచేసిన నాయకుడు వెంకటరమణ



కోడూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) : సహనశీల రాజకీయంతో అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు వెంకటరమణ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం కోడూరు మండలం పిట్టల్లంక శివారు బడేవారిపాలెంలో మాజీ సర్పంచ్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు దివంగత బడే వెంకటరమణ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాదాలకు అతీతంగా రాజకీయాలు నడిపి వెంకటరమణ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. అనంతరం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామ ప్రముఖులు బడే రత్న ఆంజనేయులు ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మర్రె గంగయ్య, కొండవీటి సునీత, బండే రాఘవ, కనగాల వెంకటేశ్వరరావు, బావిశెట్టి ప్రభాకర్, ఎంపీటీసీ లంకే భాస్కరరావు, గుడిసేవ సూర్యనారాయణ, యలవర్తి వెంకన్న, కొప్పనాతి సత్యనారాయణ, కాగిత రామారావు, రెడ్రౌతు కృష్ణబాబు, జరుగు ఆదినారాయణ, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కూరాకుల ప్రసాద్, చంద్రశేఖర్, సంగా వెంకట కృష్ణారావు, తోట రాంబాబు, ముప్పిరిశెట్టి చంటి, తోట లక్ష్మణరావు, కడవకొల్లు శ్రీనివాసరావు, కొల్లు చినబాబు, బండే సీతారామయ్య, యలవర్తి గోపీ, కూరాకుల శివయ్య, అంద్రాజు సుబ్బారావు, కంచర్లపల్లి వెంకటరమణ, సొసైటీ కార్యదర్శులు బడే సురేష్ బాబు, మత్తి అర్జునరావు, వెంకటరమణ సోదరులు నరసింహారావు, హనుమంతరావు లు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ సౌమ్య



నందిగామ,నవంబర్ 13 (వార్తాప్రభ) : తనను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్పుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పుష్ప గుచ్చం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ, శాసనమండలి కి ఛీఫ్ విప్, విప్ లుగా నియమితులైన సందర్భంగా బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా ప్రజా ప్రతినిధులు కలిశారు.సీఎం నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ప్రభుత్వ విప్ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు.సీఎంకు విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మ ముందుకు దిగివచ్చిన ఏసిపి



నందిగామ,నవంబర్ 13 (వార్తాప్రభ) : వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు లక్ష్మీనరసింహ కుటుంబ సభ్యులు ఎవరు తనను సరిగా చూడటం లేదని ఫిర్యాదు చేసేందుకు స్థానిక ఏసీపి కార్యాలయానికి రాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎసిపి తిలక్ తన కార్యాలయం నుండి బయటకు వచ్చి వృద్ధురాలిని పలకరించడం జరిగింది. బుధవారం స్థానిక ఏసీబీ కార్యాలయం ముందు జరిగిన ఈ సంఘటనను చూసిన పట్టణ ప్రజలు ఏసీబీ తిలక్ ఆ వృద్ధురాలిలో అమ్మను చూసి తన స్థాయిని విడిచి ఆటో వద్దకు వచ్చి పలకరించడాన్ని ప్రజలు తమ హర్షాన్ని వెలిబుచ్చుతున్నారు. ఆ వృద్ధురాలి సమస్యను పరిష్కరించడమే కాకుండా ఆవిడ వచ్చిన డ్రైవర్ కి ఆటో కిరాయి కూడా చెల్లించి తనలోని మానవత్వాన్ని ఎసిపి తిలక్ చాటుకున్నారు.

# 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సావాలు జయ ప్రదం చేయండి

### గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం,నవంబర్ 13 (వార్తాప్రభ) : జాతీయ గ్రంధాలయ వారోచ్చవాలు జరుపాలని గ్రంధాలయసంస్థ పిలుపు మేరకు గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గన్నవరం లో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంధాలయలు ఆధునిక దేవాలయాలు అని వాటిని మనం ఉపయోగించుకోవాలని ప్రధానంగా విద్యార్థులను ఉపయోగించుకునే విధంగా ఉపాధ్యాయులు గ్రంధాలయం సిబ్బంది,మేధావులు,కృషి చేయాలని అన్నారు.ఈ వారం రోజులు బాలురకు, బాలికలకు,పుస్తక ప్రదర్శన ఉద్యమ కారులు గూర్చి ఉపన్యాసాలు, కవి సమ్మేళనాలు, సెమినార్లు, వివిధ రకాల పోటీలు, మహిళలకు రంగవల్లి, అల్లికలు, పోటీలు ఉంటాయి అని, అలాగే గ్రూప్ పరీక్షలకు పాల్గొనే వారికి డిజిటల్ అవగాహన లాంటివి ఉంటాయి అని వాటిని ఉపయోగించు కోవాలని ఆమే కోరారు. ఈ వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమం లో పురుషోత్తపట్నం లైబ్రరియన్ కృపానందం, ముస్తాబాద గ్రామ లైబ్రరియన్ జ్యోతి పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలు



కోడూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) : కోడూరు గ్రంధాలాయాల్లో నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ వారోత్సవములలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిరోజు వివిధ రకముల పోటీలను అనగా వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, ఆటల పోటీలు మరియు రంగవల్లులు నిర్వహించి ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను మరియు మెరిట్ సర్టిఫికెట్లను అందజేయడం జరుగును. కావున విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా గ్రంధాలయ అధికారిని వై పుష్పలత కోరారు.

# వాస్తునిధి జ్యోతిష్య రత్న తోట వెంకటనారాయణకు గౌరవ డాక్టరేట్



పెడన,నవంబర్ 13 (వార్తాప్రభ) : ప్రముఖ వాస్తునిధి జ్యోతిష్యరత్న తోట వెంకటనారాయణకు గౌరవ డాక్టరేట్ లభించింది. జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఈ డాక్టరేటును ప్రకటించింది. ఈ మేరకు యూనివర్సిటీ ప్రతినిధులు వెంకటనారాయణకు సమాచారం అందజేశారు. ఈనెల 23వ తేదీన ఊటీలో ఈ డాక్టరేటును ఆయనకు అందించనున్నారు. తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సంస్థ ఇటీవల వివేకానంద జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. గౌరవ డాక్టరేట్ పొందిన వెంకటనారాయణ ను పలువురు ప్రముఖులు అభినందించారు.

# చింతలపూడి ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయండి-కృష్ణప్రసాద్

- చింతలపూడి ప్రాజెక్టు సమస్యను అసెంబ్లీలో లేవనెత్తిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్
- సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతోనే చింతలపూడికి శ్రీకారం



**అమరావతి/జి.కొండూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** చింతలపూడి ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో చింతలపూడి ఎత్తిపోతల సాగు, త్రాగు నీటి ప్రాజెక్ట్ సమస్యను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం లేవనెత్తారు.బడ్జెట్ సమావేశాల్లో తొలి ప్రశ్నను అడిగే అవకాశం తనకు కల్పించి న పెద్దలకు ఎమ్మెల్యే ముందుగా ధన్య వాదాలు తెలిపారు.అనంతరం వసంత చింతలపూడి ఎత్తిపోతల పథకం పై మాట్లాడారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ జోన్ పరిధిలో చివరి ఆయక ట్టుకు ఎగువ ప్రాంతం నుంచి నీరు సక్రమంగా రాకపోవడంతో సాగు, తాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయ న్నారు.ఈ విషయాన్ని అప్పట్లోనే గుర్తించిన సీఎం చంద్రబాబు 2017లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే చింతలపూడి ఎత్తిపోతల పథకం అనే బహుళ ప్రయోజన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం రివర్స్ పాలనలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారన్నారు.తెలుగుదేశం పాలనలో రూ.4,900 కోట్లకు గానూ దాదాపు రూ.4,200 కోట్లు ఖర్చు చేసినా, తర్వాత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోని కారణంగా రైతులకు ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. చింతల పూడి ఎత్తిపోతల కోసం ఆరు సంవత్స రాలకు ముందు ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లు,మోటార్లు నిరుప యోగంగా పడి ఉన్నాయన్నారు.వీటిని వినియోగానికి తేవడానికి రూ.2000 కోట్లు ఖర్చు చేస్తే సరిపోతుందని వెల్లడిం చారు.ఇది సాకారమైతే తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 4 పార్లమెంటు నియోజకవర్గాల్లో, 35 మండలాలకు కొత్తగా 2 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద చివరి పొలాలకు నీరు సరిగ్గా అందక ఎదురయ్యే ఇబ్బందులు చింతలపూడి ఎత్తిపోతల పథకం సంపూర్ణంగా పూర్తి అయితే ఆ సమస్య పరిష్కారమై, 4 జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలు సస్యశ్యామ లమవుతాయన్నారు.4.80 లక్షల ఎకరా లకు సాగునీరు, 29 లక్షల మంది జనాభాకు తాగునీటి భరోసా లభిస్తుంద న్నారు.రాజకీయాల కారణంగా భూసేకరణకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు.అటవీ భూములు కూడా నాలుగు హెక్టార్లు సేకరించాల్సి ఉంద న్నారు. జల్లేరు జలాశయంతో పాటు మరిన్ని ప్రతిపాదనలతో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.9,547 కోట్లకు చేరిందన్నారు. మెట్ట ప్రాంత రైతులు ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విజ్ఞప్తి చేశారు.దీనిపై జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు సమాధానమిస్తూ నాలుగు జిల్లాలకు సాగు, తాగు నీరు అందించేందుకు చింతలపూడి ఎత్తిపోతలను పథకాన్ని ప్రారంభించారని అన్నారు.తెలుగుదేశం హయాంలో రూ.3038 కోట్లు ఖర్చు చేసి 40 శాతం పనులు పూర్తిచేశారన్నారు. అయితే 2019–24లో కేవలం రూ.760 కోట్లు ఖర్చు చేసి కేవలం 5 శాతం పను లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ఆలస్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిం చారు.

# ఇంటి నుండి వచ్చే చెత్తను తడి -పొడిగా అందించి పర్యావరణాన్ని పరిరక్షించండి - కమీషనర్ శ్రీనివాసరావు





**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** పట్టణ ప్రజలు వారి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి మరియు పొడిగా విభజించి మున్సిపల్ వాహనములకు అందించి పర్యావరణమును కాపాడవలసినదిగా మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు కోరారు. పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో బుధవారం కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు లు ఈ క్రింద పేర్కొన్న ప్రాంతములను తనిఖీచేయుట జరిగినది. నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్, ఏలూరు రోడ్డు, కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లి రోడ్, విజయవాడ రోడ్, బైపాస్ రోడ్, ఆర్.టి.సి బస్టాండ్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు, శ్రీనివాస సెంటర్, స్లాటర్ పేట మరియు మందపాడు మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్త చెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగినది. 20వ వార్డు స్లాటర్ పేట మరియు 21వ వార్డు మందపాడు లను సందర్శించి శానిటేషన్ పనులను, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఎన్క్రోచ్మెంట్స్ మరియు హౌస్ హెూల్డ్ సర్వే తదితర విషయాలను ఇన్స్పెక్ట్ చేయడం జరిగినది. 2 మరియు 3 వార్డు సచివాలయాలను తనిఖీ చేయడం జరిగింది. మధ్యాహ్నం 27వ వార్డు నందు గ్యాంగ్ వర్క్ ను ఏర్పాటుచేసి స్వీపింగ్, బ్రషింగ్, డ్రైన్స్ క్లీనింగ్, పిచ్చిమొక్కలు, కాలువ పోగులను తొలగించుట.. అలాగే 31 ,32 ,33 మరియు 34 వార్డు సచివాలయాలను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ,వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ శానిటరీ మేస్త్రీలు మరియు శానిటరీ సూపర్వైజర్లు కూడా పాల్గొన్నారు. అలాగే అన్ని ప్రధాన రహదారులలో ఉదయం బ్రషింగ్ చేయించుట.. ప్రతిరోజు రాత్రి 3 వార్డులలో ఫాగింగ్ చేయించుట జరుగుచున్నది.

# సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్, నవంబర్ 13 (వార్తాప్రభ) :** నియోజకవర్గం పరిధిలో నెల కొన్న ప్రధాన సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నాగోల్ జంక్షన్ నుంచి బండ్లగూడ వర కు బిటి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎల్బీనగర్‌ను అన్ని హంగులతో చక్కగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి,సతీశ్ యాదవ్,శిల్ప,ఆజాద్,రంజిత్, శ్రీధర్,అధికారులు డి.ఈ.కనకయ్య,ఏ.ఈ.దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ ఏర్పాటుకు స్థలం కొనుగోలు చేయుటలో ఉపాధ్యాయుల చొరవ



**కోడూరు,నవంబర్ 13 (వార్తాప్రభ) :** మండల కేంద్రానికి సుదూరంగా వున్న సముద్రతీర గ్రామాలైన రామకృష్ణాపురం, సంగమేశ్వరం పంచాయతీలలోని తొమ్మిది ఆవాస ప్రాంతాల విద్యార్థులు 10 కిలోమీటర్ల పైగా దూరంలో ఉన్న హై స్కూల్ లకు వెళ్లి విద్యను అభ్యసించడానికి ముఖ్యంగా బాలికలు పడుతున్న అవస్థలను గుర్తించి గ్రామస్తులు... ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చేసిన అభ్యర్థనల మేరకు రామకృష్ణాపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను, ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించడానికి ఉపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. పాఠశాల కోసం రామకృష్ణాపురం గ్రామంలో కొనుగోలు చేయబోయే 80 సెంట్లు స్థలమ–ంనకు ముందస్తుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కారాని నాగార్జున ఉపాధ్యాయులు శ్రీ పెరవలి రాంబాబు, మరియు శ్రీ మన్నే ప్రేమ్ చందు లు తమ వంతు బాధ్యతగా అడ్వాన్స్ 50వేల రూపాయలను వితరణ గా కోడూరు MRC వద్ద MEO లు TVM రాందాస్ మరియు V. శ్రీనివాస రావు గార్లు, పాఠశాల SMC చైర్మన్ శ్రీమతి అద్దంకి ఉష,రామకృష్ణాపురం గ్రామ ప్రముఖులు శ్రీ అద్దంకి పాండురంగారావు గార్ల సమక్షంలో స్థల విక్రేత శ్రీ అద్దంకి అబ్రహం గారికి చెల్లించారు. పాఠశాల స్థలం కొనుగోలు మరియు మెరక చేయు నిమిత్తం అవసరం ఉన్న మిగిలిన సుమారు 6 లక్షల రూపాయల నగదును గ్రామస్తులు మరియు వితరణ శీలురు నుండి సేకరించి రామకృష్ణాపురం గ్రామంలో హై స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు

# ఏ.ఎన్.ఆర్. కళాశాలలో ముగిసిన న్యాక్ బృందం పర్యటన





**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** అక్కినేని నాగేశ్వరరావు కళాశాల (ఏ.ఎన్.ఆర్.) లో న్యాక్ బృందం 11, 12 తేదీలలో పర్యటించింది. ముగ్గురు సభ్యులుతో కూడిన న్యాక్ బృందం డాక్టర్ దిగంబర్ షిర్కే, చైర్ పర్సన్, వైస్ ఛాన్సలర్, శివాజీ యూనివర్సిటీ, కొల్హాపూర్, డాక్టర్ మహేష్ గర్గ్, మెంబెర్ కో ఆర్డినేటర్, ప్రొఫెసర్, హర్యానా స్కూల్ అఫ్ బిజినెస్, గురు జమ్భేశ్వర్ యూనివర్సిటీ, హర్యానా, డాక్టర్ అమ్రిత్ గొగొఇ, మెంబర్, (రిటైర్డ్ ప్రిన్సిపాల్, దులిఅజన్ కాలేజీ, అస్సాం) మొదటి రోజు యు.జి. మరియు పి.జి. విభాగాలలో విధ్యాబోధన మరియు నాణ్యత ప్రమాణాలను ఐ.క్యు.ఏ.సి. కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. రెండోవ రోజు ఐ.క్యు.ఏ.సి. సభ్యులు మరియు నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆఫీసు రికార్డులను పరిశీలించారు. ఎక్స్ ట్ సమావేశములో ఈ రెండు రోజుల పర్యవేక్షణలో వారు పరిశీలించిన అంశాలను ప్రస్తావిస్తూ నివేదికను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ కు అందజేసారు.

# బ్రహ్మంగారి బోధనలు నేటికీ అనుసరణీయం !





**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :**భక్తి, సామాజిక మార్గాలలో కాలజ్ఞాన ప్రబోధకుడు శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామివారి బోధనలు నేటికీ అజరామరం, అనుసరణీయమని పట్టణ విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు పేర్కొన్నారు. వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 416 వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వసుధ మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితమే బ్రహ్మం గారు రాసిన కాలజ్ఞాన విశేషాలు నేటికీ వాస్తవ ప్రపంచంలో స్పష్టంగా కని పిస్తూ ఉండడంతో ఆయన లోని దైవత్వాన్నీ, సామాజిక సంస్కరణ దృష్టిలో చెప్పిన ప్రవచనాలు సామాజిక మార్పులకు నేడు దారితీస్తూ ఉండడం ఆయన లోని సామాజిక సంస్కరణ వాదానికి నిదర్శన మన్నారు. జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, దేవస్థాన కమిటీ ప్రతినిధులు రాచకుళ్ల సురేష్ బాబు, యలమర్తి కోటేశ్వర రావు, పామర్తి రాజారావు, ఆముదాలపల్లి గోపి, తదితరులు మాట్లాడారు. ఈ ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా పెక్కు మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఆలయ ప్రాంగణం లో 416 దీపాలను వెలిగించారు.

# విద్యార్థినులకు సకల సౌకర్యాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. సమరం కోరారు. మోటూరు లోని బీఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన మండల అధ్యక్షుడు నాగేంద్రతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు వారి తల్లిదండ్రులు పత్రికలకు తెలిపే వరకూ ఉపాధ్యాయులు స్పందించలేదంటే వారి బాధ్యతారాహిత్యాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. క్లాస్ రూమ్ యొక్క స్లాబు పెచ్చులువుడి పడిపోవడంతో భయాందోళనలో విద్యార్థినిలు తరగతులను వినడం జరుగుతుందని.. ఉన్నఫలంగా నిధులు కేటాయించే చర్యలు ప్రారంభించాలని గురుకుల పాఠశాల బాగు చేయాలని ప్రధాన సమస్యగా ఉన్న మరుగుదొడ్లు వాటర్ సదుపాయాన్ని వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. గురువులు పాఠశాలలో ఉన్న కెమిస్ట్రీ ల్యాబ్ ఫిజికల్ ల్యాబ్ చెత్తాచెదరంతో సిమెంట్ బస్తాలతో ల్యాబ్ ని ఉపయోగించే విధంగా లేకుండా చేయడాన్ని యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం అని.. డిపిఓ కె.హేమత గారి దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. విద్యార్థినీలు అందరికీ ల్యాబులు అందుబాటులో తీసుకురావాలని ఉపయోగించే విధంగా ల్యాబులను శుభ్రపరచాలని వారికి తెలియజేసామన్నారు. సమస్యలు పరిష్కరించే విధంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని.. విద్యార్థినిలు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సమీర్, ఐద్వా నాయకురాలు పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి వచ్చాక చిరుద్యోగులపై ప్రతాపమా.. ?




**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** రూరల్ మండలం పర్నాస గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పసలాది సునీత అట్లాగే బాత్రూం క్లీన్ చేయడానికి ఆయాగా సరిహద్దు ఝాన్సీరాణి లను.. అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి నాయకులు ఒత్తిడి చేసి మీ ఇద్దరూ మానేయాలని వాళ్ళ మీద ఒత్తిడి చేస్తున్నారనీ.. దీన్ని మేము సిఐటియుగా పూర్తిగా ఖండిస్తున్నాం. చిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చేది మధ్యాహ్న భోజన కార్మికులకే నెలకు 3వేల రూపాయలు, ఆయాకి బాత్రూంలో క్లీన్ చేసేవాళ్లకు 6వేల రూపాయలు ఇస్తారు.. ఇవి కూడా నెల నెల రావు. రెండు నెలలకి మూడు నెలలకి వచ్చే పరిస్థితి ఉంది. ప్రభుత్వం జీతాలు కూడా నెలలో సక్రమంగా ఇవ్వదు కానీ ఆ గ్రామంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిందని వారిని ఒత్తిడి చేసి మానిపించాలని అక్కడ రాజకీయ నాయకులు ప్రయత్నం చేయటాన్ని మేము సిఐటియుగా తీవ్రంగా ఖండిస్తున్నాం. పార్టీలు అధికారాలు మారినప్పుడల్లా ఈ చిరు ఉద్యోగుల మీద ఎలాంటి ప్రతాపం చూపించడానికి మేము సిఐటియుగా తీవ్రంగా ఖండిస్తున్న కాబట్టి తక్షణం వాళ్ళ దాన్ని ఉపసంహరించుకుని గతంలో పనిచేసిన ఝాన్సీ రాణి ని సునీతనే కంటిన్యూ చేయాలని మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సేవలో గోదావరి కో-ఆపరేటివ్ బ్యాంక్..



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక కోతి బొమ్మ సెంటర్లోని గోదావరి కృష్ణ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో ఖాతాదారుల సమీక్ష సమావేశం బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేదూరి జీవన్ వెంకట్రావు పాల్గొని ఖాతాదారులకు బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల లోన్లు మరియు పథకాల వివరాలను వివరించారు. ఖాతాదారులు పొదుపు చేసుకున్న డబ్బుకు సెక్యూరిటీ అందించడంలో మరియు వ్యాపారులకు గ్రూప్ లోన్లు అందించేందుకు బ్యాంకు ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందని చైర్మన్ జీవన్ వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్స్ గొరిపత్తి శివరామకృష్ణ, తుంగ వెంకటేష్, గుడివాడ బ్రాంచ్ మేనేజర్ ఆరేపల్లి పృధ్వి, అసిస్టెంట్ మేనేజర్ ఓలేటి వెంకట కిషోర్ బాబు, మేనేజర్ సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి పోటీలలో బంగారు పతకం గెలుచుకున్న మాంటిస్సోరీ విద్యార్థి..



**గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఎంసిహెచ్ స్కూల్ నందు నవంబరు 9 నుండి 11వ తేదీ వరకు జరిగిన 68వ ఎస్.జీ.ఎఫ్. ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ అండర్ –19 కేటగిరి బాలుర విభాగంలో మాంటిస్సోరీ విద్యార్థి ఎస్.కె. అబ్దుల్ రెహమాన్ విశేష ప్రతిభ కనబరచి జట్టును బంగారు పతకం రావడానికి దోహదపడ్డాడు. ఈ సందర్భంగా విద్యార్థి ఎస్.కె. అబ్దుల్ రెహమాన్ ను పాఠశాల ప్రెసిడెంట్ వి. లక్ష్మి, కరస్పాండెంట్ పి.వి.వి. రమాదుర్గ మరియు కార్యవర్గ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు మరియు ఎమ్. సత్య అన్వేష్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు తెలియజేశారు.




బుధవారం లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయాగ్నస్టిక్స్ గుడివాడ వారీ సహకారంతో 3వ రోజు ఉదయం స్కంద అపార్ట్ మెంట్ వద్ద నివాసితులకు 42 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, సెక్రటరీ అన్నే నవీన్, ఆర్ సి ఉపద్రష్ట రాంబాబు, ప్రగతి సభ్యులు సీరం శ్రీనివాస్, కె.రాజు, కాబినెట్ సభ్యులు రవీంద్రనాథ్ మరియు స్పెక్ట్రమ్ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
–గుడివాడ,నవంబర్ 13 (వార్తాప్రభ) :

# పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కి గోల్డ్ మెడల్







**మైలవరం,నవంబర్ 13 (వార్తాప్రభ) :** విజయవాడ ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల(ఎ) లో నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీల లో మైలవరం డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.యస్, సి మూడవ సంవత్సరం చదువుతున్న సి హెచ్.దుర్గా ప్రసాద్ పవర్ లిఫ్టింగ్ లోని మూడు విభాగాలైన బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ మరియు స్క్వాడ్ లలో కలిపి 585 కేజీ ల బరువును ఎత్తి బంగారు పథకాన్ని సాధించి జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడ ని. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇల్ల రవి బుధవారం తెలిపారు.దుర్గాప్రసాద్ కి మొదటి నుంచి మైలవరం ఎల్ హెచ్ ఆర్ జిమ్ స్టూడియో కోచ్ రాజేష్ మంచి తర్ఫీదు ఇచ్చినట్లు కళాశాల పిడి మేజర్ మన్నే స్వామి తెలియచేశారు.చదువు తో పాటు ఆటలలో రాణిస్తూ బంగారు పతకాన్ని సాధించినందుకు ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి దుర్గా ప్రసాద్ ను ప్రత్యేకం గా అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు ఇతర అధ్యాపకులు దుర్గాప్రసాద్ ను అభినందించారు.

**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో**
**I.A. No. 435/2024**
**IN**
**I.A. No. 30/2021**
**IN**
**O.S. No. 100/2017**
బిట్వీన్ :-
చింతపల్లి టానియ అండ్ Another
... వాదులు/పిటిషనర్స్
మరియు
చింతపల్లి లతీష్‌బాబు @ లతీష్ కుమార్ @ లతీష్, తండ్రి : (లేటు) మరియన్న, వయస్సు : 43 సం.లు, పెజ్జోనిపేట, డో.నెం. 17-24-28/1, ప్రస్తుత డో.నెం. 17-24-27/B, విజయవాడ - 03.
... ప్రతివాది/రెస్పాండెంట్
పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు వాది ఎన్నిసార్లు పోస్టు ద్వారా నోటీసు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు గౌరవ కోర్టు వారు ది. 03-12-2024వ తేదీనకు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషను/దావా మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
కేసు వాయిదా తేది : 03-12-2024
(శ్రీ గౌరవ కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
ఓగ్గు గవాస్కర్
ఓగ్గు సుజాత
న్యాయవాదులు
విజయవాడ. ఫోన్ నెం. 9248144399
6-11-2024

**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో**
**I.A. No. 436/2024**
**IN**
**I.A. No. 564/2018**
**IN**
**O.S. No. 100/2017**
బిట్వీన్ :-
చింతపల్లి టానియ అండ్ Another
... వాదులు/పిటిషనర్స్
మరియు
చింతపల్లి లతీష్‌బాబు @ లతీష్ కుమార్ @ లతీష్, తండ్రి : (లేటు) మరియన్న, వయస్సు : 43 సం.లు, పెజ్జోనిపేట, డో.నెం. 17-24-28/1, ప్రస్తుత డో.నెం. 17-24-27/B, విజయవాడ - 03.
... ప్రతివాది/రెస్పాండెంట్
పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు వాది ఎన్నిసార్లు పోస్టు ద్వారా నోటీసు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు గౌరవ కోర్టు వారు ది. 03-12-2024వ తేదీనకు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషను/దావా మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
కేసు వాయిదా తేది : 03-12-2024
(శ్రీ గౌరవ కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
ఓగ్గు గవాస్కర్
ఓగ్గు సుజాత
న్యాయవాదులు
విజయవాడ. ఫోన్ నెం. 9248144399
6-11-2024

**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో**
**I.A. No. 434/2024**
**IN**
**O.S. No. 100/2017**
బిట్వీన్ :-
చింతపల్లి టానియ అండ్ Another
... వాదులు/పిటిషనర్స్
మరియు
చింతపల్లి లతీష్‌బాబు @ లతీష్ కుమార్ @ లతీష్, తండ్రి : (లేటు) మరియన్న, వయస్సు : 43 సం.లు, పెజ్జోనిపేట, డో.నెం. 17-24-28/1, ప్రస్తుత డో.నెం. 17-24-27/B, విజయవాడ - 03.
... ప్రతివాది/రెస్పాండెంట్
పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు వాది ఎన్నిసార్లు పోస్టు ద్వారా నోటీసు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు కోర్టు వారు ది. 03-12-2024వ తేదీనకు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషను/దావా మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
కేసు వాయిదా తేది : 03-12-2024
(శ్రీ గౌరవ కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
ఓగ్గు గవాస్కర్
ఓగ్గు సుజాత
న్యాయవాదులు
విజయవాడ. ఫోన్ నెం. 9248144399
6-11-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188